# శ్రీ మద్దిలేటి స్వామి ఆలయానికి రూ.3.50లక్షల ఆదాయం

**బేతంచెర్ల,నవంబర్5,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానానికి రూ.3,52,743ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి శనివారం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి,శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని వివిధ రూపాల్లో మొక్కులు తీర్చుకున్నారు.ఇందులో భాగంగా వివిధ సేవల టిక్కెట్ల ద్వారా కేశఖండన,దుకాణాల లీజులు,రూముల బాడుగుల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు ఆయన తెలిపారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 7వ తేదిన స్వామివారి ఆలయంలో కార్తీకదీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.8వ తేది సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా నిత్య పూజల అనంతరం ఉదయం 6గంటలకు ఆలయాన్ని మూసివేసి 9వ తేది ఉదయం సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించడం జరుగుతుందన్న విషయాన్ని భక్తులు గమనించాలని ఈవో తెలిపారు.



శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం


కర్నూలు । నంద్యాల
వార్త
6 నవంబర్, 2022 ఆదివారం పేజీలు 4


# ఆదోని ప్రాంత అభివృద్ధే సీఎం లక్ష్యం : మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆదోనిలీగల్, నవంబర్05, ప్రభాతవార్త ;** ఆదోని ప్రాంత అభివృద్ధే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. కర్ణాటక సరిహద్దు ఆంధ్ర రాష్ట్రం రాజధానికి శివారున ఉన్న ఆదోని ప్రాంతంలో నిరక్ష్యరాస్యత, మూడాచారాలు, కేవలం వర్షాధారంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న ఈ ప్రాంతం, ప్రజలను అన్నివిధాలుగా ఆదుకునేందుకు సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారని చెప్పారు. శనివారం ఆదోని పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఆదోని ప్రాంత డెవలప్‌మెంట్ అథారిటీ సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ కోటేశ్వరరావు అధ్యఓతన నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ ప్రాంతాల ఎమ్మెల్యేలు సాయిప్రసాద్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, బాలనాగిరెడ్డి, కంగాటి శ్రీదేవి, జాయింట్ కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ పాల్గొన్నారు. ఆదోని ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలను కలెక్టర్ సేకరించారు. కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి సీఎంకు నివేదించనున్నామని మంత్రి చెప్పారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై సలహాలు, సూచనలు అందించారు.

**- వలసల నివారణకు కార్యాచకరణ ప్రణాళిక**

ఆదోని ప్రాంతంలో వలసల నివారణకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదోని డివిజన్‌లోని ఆదోని,ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్నదే సీఎం సంకల్పమని చెప్పారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసమే ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, జిల్లా ,డివిజన్‌స్థాయి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటూ వలసలను శాశ్వతంగా నివారించే చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఆదోని ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి తలపెట్టిన ఆదోని డెవలప్‌మెంట్ అథారిటీ గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రి ఇచ్చిన సలహాలు, సూచనలను సేకరించి కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తామని కలెక్టర్ చెప్పారు.



## గడప గడపకు మన ప్రభుత్వం



**బనగానపల్లె, నవంబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని అప్పలాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే గ్రామ సర్పంచ్ పొందుగల చిన్నమ్మ,గ్రామ వైసీపీ నాయకులు పొందుగల అశోక్ కుమార్‌రెడ్డి,పొందుగల హరీష్‌రెడ్డి,ఆర్.వెంకటసుబ్బారెడ్డి,కర్రా తిరుపంరెడ్డిలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలవుతున్నాయంటూ తెలుసుకోవడమే కాకుండా మూడు సంవత్సరాల కాలంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆ పథకాల ద్వారా ఎంతో మంది లబ్దిపొందారని తెలియజేస్తూ ముందుకు సాగారు.అలాగే గ్రామంలోని ప్రధాన సమస్య ఏమైనా ఉన్నాయా అంటూ ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇంకా అర్హులైన వారు ఉంటే ఏమైనా పథకాలు లబ్దిచేకూరకుంటే వారికి పథకాలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అలాంటి నాయకుడిని మనం మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపిడివో శివరామయ్య,తహసీల్దార్ రామకృష్ణ,పంచాయ తీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, హౌసి ంగ్ ఏఈ నాగరాజు,వీఆర్వో సంఘం అధ్యక్షులు ఎస్.సురేష్‌రెడ్డి, నం దివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి,అన్ని శాఖల అధికారులు,సచివాల య సిబ్బంది,వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,కైప మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి,టంగుటూరు లింగాల పెద్దశివారెడ్డి,గాలి హనుమంతరెడ్డి,వంగల సురేష్,కానాల నాగేశ్వరరెడ్డి,విఠలాపురం గాలి వీరారెడ్డి,నడిపెన్న,కార్యకర్తలు వడ్డె మురళీ,వెంకటసుబ్బయ్య,నాగరాజు,పుల్లయ్య,శ్రీనివాసులు,మంజులశ్రీనివాసులు,చంద్రుడు,ప్రభాకర్,మనోజ్,ఈడిగ రమణ,ఉసేన్‌బాషా,పెద్ద అల్లబకాష్,దస్తగిరయ్య,బోయ రమణ,హేమంత్,గోపాల్,వెంకటేశ్వర్లు, ఓర్సు శ్రీనివాసులు,వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక శోభతో

## కల కల లాడిన ఆలయాలు

**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త :** కార్తీక మాసంను పురస్కరించుకొని ప్రధాన ఆలయాలన్నీ కార్తీక శోభతో కల కల లాడాయి.మండలంలోని రామళ్లకోటలోని వనం శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో,బ్రహ్మగుండంలోని కామేశ్వరి సహిత బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో,వెల్దుర్తిలోని పశులోని దేవాలయం,సిద్దేశ్వరస్వామి ఆలయం,ఆంజనేయస్వామి ఆలయంలో,బొమ్మిరెడ్డిపల్లిలోని భీమలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాలాధారణభక్తులు పూజలు చేయగా, మహిళలు కార్తీకదీపాలు వెలిగించారు.



# నాడు-నేడుతో అభివృద్ధి, వలసల నివారణ : జిల్లా కలెక్టర్



**ఆదోనిటౌన్, నవంబర్05, ప్రభాతవార్త ;** నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆదోని ప్రాంతం అభివృద్ధి చేపడతామని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు అన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్‌హాలులో ఆదోని డివిజన్ స్థాయి ఉన్నతాధికారుల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఆదోని ప్రాంతంలోని అన్ని పాఠశాలలు, ఆస్పత్రులను నాడు-నేడు కింద ఎంపిక చేసి నివేదికలు పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్, విద్య, వైద్యం, పరిశ్రమలు, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు ఆ దిశగా దృష్టి సారించాలని సూచించారు. ఆదోని ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై తెలుసుకున్నారు. 51.31 శాతం అక్షరాస్యత ఉండడం విచారించాల్సిన అంశమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులదే కీకలపాత్ర అని చెప్పారు. సంక్షేమశాఖ అధికారులు శ్రద్ధ తీసుకుని, అభివృద్ధి వైపు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు ఒకటి, రెండు రోజులు పాఠశాలలకు వెళ్లలేదంటూ ఎందుకు రాలేదు అనే వివరాలను ఉపాధ్యాయులు విచారించాలన్నారు. విద్య పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్య ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ప్రతి అర్బన్ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆస్పత్రుల్లో వంద శాతం వైద్యాన్ని అందించే విధంగా డాక్టర్లు సేవలు అందించాలన్నారు. ఆస్పత్రుల అభివృద్ధికి, సౌకర్యాలను నివేదికలు పంపాలన్నారు. ప్రత్యేకంగా ఎడారి అయిన ఆదోని ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే డ్రిప్ ఇరిగేషన్, టమాటా సాగుతో పాటు అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు, గొర్రెల పెంపకం పరిశ్రమల ఏర్పాటు, జలజీవన మిషన్ అమలు, విద్యారంగం అభివృద్ధి, ఉపాధి పనులు, గరిష్ట కూలీ అందించడం తదితరవాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ కాంతరెడ్డి, డ్వామాపీడీ అమరనాథరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్‌రెడ్డి, సీపీఓ అప్పలకొండ, డీఈఓ రంగారెడ్డి, ఎస్ఎస్ఏ పీఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాపిలిని అభివృద్ధి చేయడమే లక్ష్యం : ఆర్థికశాఖ మంత్రి బుగ్గన





**ప్యాపిలి నవంబరు5(ప్రభాతవార్త ):** ప్యాపిలి మండలంలో అభివృద్ది అంటే తాము చేసినవేనని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఓబులదేవరపల్లి గ్రామానికి కోటి 79లక్షల రూపాయల నిధులను నిర్మించిన బిటి రోడ్డును శనివారం మంత్రి బుగ్గన 1.85కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసు న్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారందరికి రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా అమలు చేస్తున్నామని ప్రకటించారు. గ్రామాలలో నెలకోన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రకటించారు. ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్దికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వ హయంలో జరుగుతున్న అబివృద్దిని చూసి ఓర్వలేక అర్ధంపర్ధం లేని ఆరోపణలను, విమర్శలను చేస్తున్న ప్రతిపక్షాలకు ప్రజలే తగిన బుద్ధి చెపుతారని స్పష్టం చేశారు. పాదయాత్ర సమయంలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలోపే నేరవేర్చామని వివరించారు. నియోజకవర్గంలో కీలకమైన మండలమైన ప్యాపిలి మండల ప్రజలకు మెరుగైన విద్య, వైద్యాన్ని అందించడంలో భాగంగా నాడు నేడు కింద ఆసుపత్రులు, పాఠశాలలను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామని, అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి, ఎమ్పీపి గోకులలక్ష్మి, వ్యవసాయ మండలి మెటు ట్లపల్లె వెంకటేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ భువనేశ్వరరెడ్డి, కలచట్ల వైకాపా నాయకులు బత్తుల రమేష్‌రెడ్డి, బోరా మల్లికార్జునరెడ్డి, బోరెడ్డి రాము, గండికోట చిన్న రామాంజనేయులు, పెద్దపూజర్ల నాయకులు కమతం భాస్కరరెడ్డి, ఎర్రిస్వామి, ఎమ్పీడివో ఫజిల్‌రహిమాన్, ఆర్డీవో వెంకటరెడ్డి, తాహసిల్దార్ శివరాముడు, ఏవో షేక్షావలి, ఆర్‌డబ్ల్యూఎస్ రవి, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గోన్నారు.

## కుందూ బ్రిడ్జికి మోక్షం

**నంద్యాల క్రైం, నవంబరు 5, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని ఎమెమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి నేరవేర్చారు. కొన్నిర సంవత్సరాలుగా కుందూ బ్రిడ్జి నిర్మాణం పనులు నత్తనడకన పనులు సాగేవి. బ్రిడ్జికి ఇరువైపుల భూ సమస్య ఉండేది. ఎస్ఆర్‌బిసి కాలనీ, పోలూరు, నందమూరినగర్, వైఎస్ఆర్ నగర్ ప్రాంతాలకు పోయే ప్రజలకు వర్షకాలంలో ఇబ్బందులు పడేవారు వరద నీరు బ్రిడ్జిపై ప్రవహిస్తుండడంతో రాకపోకల ఇబ్బందులుండేవి. బ్రిడ్జికి అటువైపు వందల ఎకరాల స్థలాలు ఉన్న బ్రిడ్జి సమస్యతో ప్లాటు కొన్నవారు ఇళ్లు కట్టుకోలేక ఉన్నారు. ప్రభుత్వం టిడ్కో గృహాలు ప్రజలకు ఇచ్చేందుకు మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈనేపధ్యంలో ఎమెమ్మెల్యే శిల్పా చొరవ తీసుకొని బ్రిడ్జికి అటు ఇటు ఉన్న భూ యజమానులతో సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచుస్తున్న కుందూ బ్రిడ్జికి మోక్షం లభించింది.సోమవారం నుంచి పనులు వేగవంతం చేస్తున్నట్లు అధికార యంత్రాంగ సమాచారం. ఎన్నికల సమయంలో ఆప్రాంతంలో పర్యటించిన సమయంలో ప్రజలు బ్రిడ్జి సమస్యను ఆయన దృష్టికితెచ్చారు. సమస్యను సావధానంగా విన్నశిల్పా మొదట బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా అయ్యే విధంగా కృషిచేశారు. యజమానులతో సంప్రదించి తగిన న్యాయంచేస్తానని చెప్పిన ఆయన భూ యజమానులు అంగీకారం తెలిపారు. అలాగే మీనాక్షి హోటల్ నుంచి పోలూరు రోడ్డు వరకు వయా ఎస్ఆర్‌బిసి కాలనీ మీదుగా రోడ్డుకు కూడ మోక్షం లభించింది. బ్రిడ్జి నిర్మాణం పూర్తి త్వరగా పూర్తి అయితే ఇళ్ళ నిర్మాణంలో ఎందరికో ఉపాధి కలుగుతుంది. ఎన్నో సంవత్సరాలు ఎదురుస్తున్న బ్రిడ్జి నిర్మాణం కళ సాకారం అవుతుంది.

## పట్టు వస్త్రాలు సమర్పణ



**మహానంది, నవంబరు 5, ప్రభాతవార్త:** శ్రీమద్విరాట్ పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 414వ జయంతి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మహానంది దేవస్థానం తరుపున పట్టు వస్త్రాలను ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు సమర్పించారు. శనివారం జిల్లా దేవాదాయశాఖ అదేశాల మేరకు కడప జిల్లా బ్రహ్మంగారి మఠంకు పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. మఠం ఎ సి శంకర్‌బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యచారి ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం మఠం అధికారులు ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులను శేషవస్త్రాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ళ సొంతింటి కళ నెరవేరేలా కృషిచేయాలి



**నంద్యాల, నవంబరు 5, ప్రభాతవార్త:** పేదోళ్ళ సొంతింటి కళ నెరవేర్చేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇళ్ళ నిర్మాణాల పనులు ముమ్మరం చేస్తుందని అధికారులు చిత్తశుద్దితో కృషిచేసి గడువులోగ పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో గృహ నిర్మాణశాఖ పిడి శేషుబాబు, హౌసింగ్ ఇఇ మాధవరావు,మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ డిఇలు, ఎంపిడిఓలు, ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాటాడుతూ జగనన్న లేఅవుట్‌లలో మొత్తం 48,995 ఇళ్ళ మంజూరులో ఇప్పటివరకు 6,339 గృహాలు మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. 9,009 గృహాలు బేస్‌మెంటు స్థాయిలో, 23,411 బిలో బేస్‌మెంటు స్థాయిలో, 4580 గృహాలు ఇంకా ప్రారంభం కాలేదని అధికారులు నిర్లక్ష్యం తగదన్నారు. ఒక్కొక్క సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంటుకు రెండు గృహాలు స్టేజ్ కన్వర్షన్‌కు తీసుకువచ్చేలాగ లక్ష్యాలను నిర్దేశించాలని హౌసింగ్ డిఇలను అదేశించారు. జిల్లా వ్యాప్తంగా రోజుకు 361 గృహాలు స్టేజ్ కన్వర్షన్‌కు ప్రణాళికలు సిద్దం చేయాలని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి అవాజ్ యోజన పథకం కింద మంజూరైన 12,201 గృహాలకు గాను 11,598 గృహాలకు పరిపాలన ఉత్తర్వులు మంజూరు అయ్యాయని ఇందులో 10,378 గృహాలు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు రిజిస్ట్రేషన్ 6,932 గృహాలకు జియోట్యాగ్ చేశారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్నవాటిని యుద్ధ ప్రాదిపదికన గ్రౌండింగ్ చేయాలని అదేశించారు. జగనన్న లేఅవుట్‌లలో నీరు, ఇసుక, సిమెంటు, స్టీల్ కొరత లేకుండా అన్నిరకాల సదుపాయాలు సమకూర్చాలని హౌసింగ్ సిబ్బందిని అదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్పీ పేరెడ్ మైదానంలో ఫోన్ల పంపిణి

**- 2వ విడత రికవరీలో 1,047**

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో**

**"మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమం**

**కర్నూలు విద్య, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా జిల్లా పోలీసులు అతితక్కువ సమయంలోనే రెండవ విడతలో భాగంగా వివిధ రాష్ట్రాల నుండి రికవరీ చేసిన 1.047 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ శనివారం బాధితులకు అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పేరెడ్ మైదానంలో మొబైల్ రికవరీ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిజిపి ప్రభుత్వ అదేశాల మేరకు మైబైల్ మేళా నిర్వహించామనా న్నరు. 1000కి పైగా ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. 4 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయని వాటన్నింటిపై చర్యలు తీసుకుంటామన్నారు. మైబైల్ ట్రాకింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు మీడియా వారు సహకరించాలన్నారు. వందశాతం మొబైల్ వెతికి ఇచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. సైబర్ టీమ్ ప్రతిఒక్క పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు పోలీసులు మొబైల్ ట్రాకింగ్‌పై బాగా పనిచేస్తున్నారన్నారు. మైబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీస్‌స్టేషన్లకు వెళ్లడంపై అసౌకర్యంగా ఉందని ఫిడ్ బ్యాంకు రావడంతో డిజిపి అదేశాల మేరకు సులభతరమైన పద్దతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్‌ను ఏర్పాటు చేశామనా న్నరు. రెండవ విడతలో రికవరీ చేసిన మైబైల్ ఫోన్ల విలువ రూ.2.5 కోట్ల విలువ ఉంటుందన్నారు. రెండు నెలల్లోనే ఈసెల్‌ఫోన్లు రికవరీ చేయడం జరిగిందన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడ సెల్‌ఫోన్లు పొగొట్టుకున్నట్లు బాధితుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఎలాంటి రుసుం చెల్లించకుండా ఉచితంగా కర్నూలు పోలీస్ వెబ్‌సైట్‌కు వెళ్లి పొగొట్టుకున్న సెల్‌ఫోన్ వివరాలు అందజేస్తే సెల్‌ఫోన్ రికవరీ చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈసందరభంగా జిల్లా ఎస్పీకి, కర్నూలు పోలీసులకు సెల్‌ఫోన్లు పొందిన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్, కర్నూలు పట్టణ డిఎస్పీ, కెవి మహేష్, కర్నూలు టూటౌన్ సిఐ శ్రీనివాసులు, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీమ్ ఎస్ఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.



బాధితులకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న దృశ్యం

# అయ్యో పాపం..

**- చిన్నారిని కబలించిన డెంగ్యూ..**

**- డెంగ్యూ లక్షణాలతో 7 నెలల పసికందు మృతి..**

**కోసిగి, నవంబరు 5, ప్రభాతవార్త :** ఆ దంపతులకు ఇద్దరు ఆడపిల్లల తరువాత మగపిల్ల వాడు కావలెనని దేవుడికి మొక్కుకున్నారు.. ఇందులో భాగంగా ఆదంపతులకు అనుకున్నట్లే మగపిల్లవాడు పుట్టాడు.. పుట్టిన పిల్లవాడికి ఆర్యాన్ పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో వారితో విధి ఆటలాడింది..7 నెలలు అల్లారు ముద్దుగా పెంచుకున్న ఆ పసికందుకు డెంగ్యూ విష జ్వరం సోకింది..దీంతో వారి కళ్ల ముందే పసికందు ప్రాణాలు వదలడంతో చూసిన వారందరూ అయ్యో పాపం ఇలా జరిగిందేమని కంటతడి పెట్టుకున్న సంఘటన కోసిగిలో శనివారం చోటు చేసుకుంది.. వివరాలను పరిశీలిస్తే కోసిగి గ్రామంలోని శ్రీ భీరప్ప గుడి సమీపంలో నివాసముంటున్న ఇబ్రాహీమ్‌కు ఇద్దరు ఆడ సంతానం తరువాత ఒక మగపిల్లవాడు 7 నెలల క్రితం జన్మించాడు.. దీంతో వారింట్లో ఎప్పుడు కూడా చిరునవ్వులు వెల్లివిరిసేవి.. కానీ ఆ ముసి నవ్వులు ఎక్కువ కాలం నిలబడలేదు.. గత మూడు రోజుల క్రితం బాలుడికి జ్వరం వచ్చింది..వెంటనే కోసిగిలోనే ప్రధమ చికిత్స చేయించి ఆదోని చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు.. అక్కడ పరిస్థితి విషమించింది.. రక్త కణాలు పూర్తిగా పడిపోయాయని పరిస్థితి చేజారి పోతుందని వెంటనే బాలుడిని కర్నూలుకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు.. హుటాహుటిన కర్నూలులోని కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు..అక్కడ చికిత్స పొందుతూనే కోలుకోలేక శనివారం మృతి చెందాడు..తన కుమారుడు డెంగ్యూ జ్వరంతోనే మృతి చెందినట్లు తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు చూసి కాలనీ వాసులు కంటతడి పెట్టి అయ్యోపాపం అంటూ నిట్టూర్పులు విడిచారు..



మృతి చెందిన బాలుడు అర్యాన్.

# ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు - చల్లా శ్రీలక్ష్మి



**అవుకు,నవంబర్5,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా కుటుంబానికి భరోసా ఇచ్చినందుకు ధన్యవాదాలని అవుకు మండల జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి తెలియజేశారు.ఈ సందర్భంగా చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ గత 18నెలల క్రితం 2021 జనవరి 21న రాజకీయాలలో దిట్ట అయిన రాజకీయవేత్తగా గుర్తింపు పొంది రాష్ట్ర రాజకీయాలలోని తనకంటూ ప్రత్యేక స్థాయిని సంపాదించుకున్న చల్లా రామకృష్ణారెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులుగా మరణించారు.అనంతరం వారు చనిపోయిన ఆరు రోజుల తరువాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా గన్నవరం నుండి అవుకుకు చేరుకుని అప్పుడు మా చల్లా కుటుంబ సభ్యులకు అండగా ఉన్నానని పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి నేను అండగా ఉంటానని సీఎం తెలియజేశారని తరువాత ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులుగా తిరిగి మా భర్త చల్లా భగీరథరెడ్డిని ఎంపిక చేయడం జరిగిందని ఆ రోజు మా కుటుంబానికి ఇచ్చిన అండ,భరోసాలతో రాజకీయాలలో చురుగ్గా ముఖ్యపాత్ర వహించే తరుణంలో ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి 16నెలల కాలంలోనే తీవ్ర అనారోగ్యంతో ఈనెల 3వ తేది తెల్లవారుజామున మరణించడం జరిగిందని ఆమె తెలియజేశారు.ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రేమతో మా కుటుంబంపై ఉన్న అభిమానంతో చనిపోయిన వెంటనే ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం మా ప్రాంత ప్రజలకు వైఎస్సార్‌సీపీ నాయకులు కొండంత అండగా ఉన్నారని మా బాధలను ఎంతో ఓపికతో వినడం పట్ల చల్లా కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేయడం పట్ల మా కుటుంబ సభ్యులందరూ జీవితాంతం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చూపించిన ఆదరాభిమానాలను మా చల్లా కుటుంబం చిరకాలం గుండెలో నిలుపుకుని వారి వెంట నడుస్తామని ఆమె తెలియజేశారు.

**బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ధన్యవాదాలు :** నా భర్త చల్లా భగీరథరెడ్డి హైదరాబాద్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు వరుసగా నాలుగైదు సార్లు మా వెంట ఉన్న బనగానపల్లె నియోజకవర్గ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించడానికి వచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి,నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్,నంద్యాల జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అంజాద్ బాషా,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ,పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి,నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురూరు ఆర్థర్,నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి,తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి,నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా,రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ కర్రా గిరిజారెడ్డి,జమ్మలమడుగు రామసుబ్బారెడ్డి,పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథిరెడ్డి,బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా వీరితోపాటు అన్ని విధాలుగా సహకరించినటు వంటి ఎస్పీ రఘువీర్‌రెడ్డి మరియు మాకు ఎల్లకాలం అండదండగా ఉన్న అవుకు,ఉప్పలపాడు,జునుంతల,కొండమనాయుని పల్లె గ్రామాల ప్రజలు మరియు బనగానపల్లె నియోజకవర్గ నాయకులకు,కార్యకర్తలకు,ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలను ఆమె తెలియజేశారు. వీరితోపాటు అన్ని శాఖల అధికారులు,పోలీస్, పత్రికా విలేకరులకు నా ప్రత్యేక కృతజ్ఞతలను చల్లా శ్రీలక్ష్మి తెలియజేశారు.ఎల్లప్పుడు చల్లా కుటుంబం ప్రజలతో మమేకమై ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని చల్లా శ్రీలక్ష్మి తెలియజేశారు.కార్యక్రమంలో చల్లా కుటుంబ సభ్యులు చల్లా సూర్య ప్రకాష్‌రెడ్డి,చల్లా రాజశేఖర్‌రెడ్డి,చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి,చల్లా అమర్‌నాథ్‌రెడ్డి,బృందారెడ్డి, పృథ్వీరెడ్డి,చల్లా రఘునాధరెడ్డి,చల్లా శ్రీదేవి,చల్లా విఘ్నేశ్వరరెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారతదేశంలో అవినీతిని నిర్మూలిద్దాం

**– గార్గేయపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సాహిత్య**

**కర్నూలురూరల్,నవంబర్5,ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని గార్గేయపురం గ్రామం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సాహిత్య,అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మిప్రసన్న గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించి భారతదేశంలో అవినీతిని నిర్మూలి ంచడానికి అవగాహన సదస్సును హైస్కూల్ విద్యార్థిని,విద్యార్థులతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 8,9,10వ తరగతి స్కూల్ విద్యార్థిని,విద్యార్థులకు అవినీతి నిర్మూలన పై అవగాహన సదస్సులో పోటీలు నిర్వహించారు.విద్యార్థినిలు విద్యార్థులతో పోటీపడి అవినీతి నిర్మూలనకు ప్రసంగాలు చేశారు.ఈ కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థినిలు జస్విత ప్రథమ బహుమతి,తులసి ద్వితీయ బహుమతి,తృతీయ బహుమతి 10వ తరగతి విద్యార్థిని పల్లవి అందుకున్నారు.ఈ సందర్భంగా మేనేజర్ సాహిత్య మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం దేశంలో ఒక ప్రధాన సమస్యగా మారిందని దీని నిర్మూలనకు విద్యార్థి దశ నుండే అందరికి అవగాహన ఉండాలని ఆమె అన్నారు.భారతదేశంలో అవినీతిని నిర్మూలిస్తే ప్రపంచంలోనే మన భారతదేశం ఒక గొప్ప దేశంగా రాణిస్తుందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యార్థిని,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా అవినీతి నిర్మూలన అనే కార్యక్రమంలో పాల్గొన్నారు.అదే విధంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ,వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు,తెలుగు ఉపాధ్యాయుడు పవన్ పుత్రారెడ్డి,శారద లక్ష్మి,రామచంద్రుడు,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**దేవనకొండ,నవంబరు 5,ప్రభాతవార్త :** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన మరియు జాతీయ సమగ్రత గురించి దేవనకొండ బ్రాంచి వారు ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందంచే నేలతలమర్రి గ్రామప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపిజిబి బ్యాంక్ మేనేజర్ కె రామకృష్ణ మాట్లాడుతూ బ్యాంకులో ఉన్నటువంటి పథకాలు,రుణాలు సామాజిక భద్రత,జీవనజ్యోతి,భీమా యోజన పథకం, సురక్ష భీమా పథకం అటల్ పెన్షన్ యోజన పథకం ఇన్సూరెన్స్ పథకాల గురించి గ్రామప్రజలకు వివరించారు. బ్యాంకు నందు అందిస్తున్న స్కీం,సేవల గురించి మ్యాజిక్ షో ద్వార మాటల ద్వార పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యేరీతిలో కళాజాతచే తెలియపరచామన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జె దామోదరరెడ్డి,క్యాషియర్ సునీల్‌కుమార యాదవ్,కళాజాత బృందం వారు రవి(మేజిషియన్),వెంకటేష్ (డప్పు),గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రెచ్చిపోతున్న పేకాటరాయుళ్లు..!

**పెద్దకడుబూరు,నవంబరు 5,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండలంలో పేకాటరాయుళ్లు రెచ్చిపోతున్నారు. ఉదయం నుంచి అర్థరాత్రి వరకు రూ.లక్షల్లో పేకాట ఆడుతున్నారు. అయితే ఇతర గ్రామాల నుంచి పేకాట ఆడేందుకు కొండ గుహల్లో చాటుగా రూ.లక్షల్లో మరియు మోటర్ సైకిళ్లు పెట్టి ఆడుతున్నారు. మండలంలో విచ్చలవిడిగా పేకాట ఆడుతున్నారని పోలీసులకు చెప్పినా నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదివరకే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులుకు చెబితే మాకు సమాచారం ఇవ్వండి మేము చూసుకుంటామని సవాల్ విసిరారు కానీ పేకాట రాయుళ్లు ఎక్కడ పేకాట ఆడుతున్నారన్న విషయం తెలిసి కూడ పోలీసులు ఏమీ చేయలేకపోతున్నారు. అక్కడికి వెళితే పెద్దపెద్ద నాయకుల నుండి ఫోన్లు వస్తాయి మెల్లగా అక్కడ నుండి జారుకుంటారు. చాటుగా పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లపై ఇప్పటివరకు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ముడుపులు ముడుతుండడంతోనే పట్టించుకోకుండ ఉన్నారని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కొందరు కానిస్టేబుళ్లు వారితో కలిసి స్థావరాలకు వెళ్లకుండ మేము చూసుకుంటాం అని మీరు భయపడకుండ నిర్భయంగా ఆడండి అని చెబుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పేకాటరాయుళ్ల పూటకు గతి లేకున్నా కూలీ..నాలి చేసుకుంటూ బ్రతుకుతున్న ఆడబిడ్డల పసుపు తాళ్లు తెంపేవిధంగా ప్రవర్తిస్తున్నారని ఇందుకు పోలీసులు కూడ సహకరించడం సిగ్గుచేటని మహిళలు,ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు పేకాట స్థావరాలపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ఆడబిడ్డలు,గ్రామాల ప్రజలు ప్రాధేయపడుతున్నారు.

## కార్మికులకు కూలీల రేట్లు పెంచాలి

**తుగ్గలి,నవంబరు 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పనిచేసే కార్మికులకు కూలీరేట్లను పెంచాలని పత్తికొండ,తుగ్గలి సిపిఎం మండల కార్యదర్శులు రంగారెడ్డి,శ్రీ రాములు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ అనుబంధ సంఘమైన సిఐటియు ఆధ్వర్యంలో తుగ్గలిలో కార్మికులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి కార్మికులను పలు విషయాలు అడిగి తెలుసుకుని కార్మికులకు యజమానులు తగిన కూలీల రేటు చెల్లించడం లేదన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కార్మికులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో సిపిఎం నాయకులు యజమానితో మాట్లాడి కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేప్రయత్నం చేస్తుందన్నారు. పనికి తగ్గట్లుగా వేతనాలు ఇవ్వకపోవడంతో అరకొర వేతనాలతో జీవనం ఎలా సాగించాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కార్మిక చట్టాలు అనుసరించి వారికి వేతనాలు అందేవిధంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొండారెడ్డి,దస్తగిరి, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం

**హొళగుంద,నవంబరు 5,ప్రభాతవార్త :** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ముందుండి నిరంతరం పోరాటాలు చేస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ అన్నారు. శనివారం మండల పరిధిలోని హొన్నూరు ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ మాట్లాడుతూ పాఠశాలకు కాంపౌండ్ వాల్,తాగునీటి సమస్య,బాత్‌రూంల సమస్య తీర్చాలన్నారు. కర్ణాటక రాష్ట్రానికి ఆనుకుని ఉన్న వేదావతి నది అధిక వర్షాల వల్ల నీరు ప్రవహించినప్పుడు ఆ నీటిలో జీవించే జీవులు పాఠశాల వైపు పాములు,ఇతర జీవులు వస్తున్నాయని,విద్యార్థులకు ఏదైన ప్రమాదం జరిగితే ఎవరు భాద్యత వహిస్తారని ప్రశ్నించారు. కావున పాఠశాలకు కాంపౌండ్ వాల్,తాగునీరు, బాత్‌రూంల సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు. అలాగే హెచ్ కొట్టాల పాఠశాలకు నూతన భవనాన్ని, కాంపౌండ్ వాల్ నాడు-నేడు కింద మంజూరు చేసి మరమత్తులు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## రామాలయంలో తులసి దామోదర కళ్యాణమహోత్సవం

**నంద్యాల హాస్పటల్, నవంబరు 5, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని రామాలయంలో శ్రీభగవత్ సేవా సమాజ్ అధ్వర్యంలో తులసి దామోదర కళ్యాణమహోత్సవం శనివారం కన్నులపండువగా కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. చంద్రశేఖరేంద్ర సరస్వతీ ప్రాంగణంలో జరిగిన ఈ ఉత్సవంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. కమిటీ నిర్వాహకులైన సముద్రాల సూరయ్య, మదుసూధన్‌రావు, దేవరశెట్టి శ్రీనివాస్, గురుప్రసాద్‌ల అధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులతో దీపాలంకరణ చేశారు. ఈరోజు కళ్యాణదాతలుగా సముద్రాల సూరయ్య, సువర్ణ కుమారి, మాఘం గురుప్రసాద్, రేవతిదేవి, ఇసనకర్ర సత్యనారాయణ,సీతామహాలక్ష్మి, పార్థసారది కృష్ణ, లక్ష్మీదేవిల అధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంతో పాటు రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని హోమాలు కూడ ఈరామాలయంలో నిర్వహించారు. పట్టణంలోని భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికడదాం - మనవంతు కర్తవ్యం నిర్వహిద్దాం

**నంద్యాల హాస్పటల్, నవంబరు 5, ప్రభాతవార్త:** జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఇచ్చిన అదేశాలను అధికారులందరు తప్పక పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో బాల్య వివాహాలు, చిన్నపిల్లల ఆరోగ్యం, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రతలపై ఎంపిడిఓ కార్యాలయం నందు ఒకరోజు వర్కుషాపు నిర్వహించారు. జిల్లాలో ఉన్నటువంటి ఐసిడిఎస్ అధ్వర్యంలో నిర్వహించే అంగన్వాడి సెంటర్లల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఐసిడిఎస్ పిడి లీలావతి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో వక్తలు ప్రసంగించారు. పిహెచ్‌సిలలో పనిచేస్తున్న హెల్త్ ఎడ్యూకేటర్లు విద్యాశాఖ సిబ్బంది, డిఆర్‌డిఎ సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, రెడ్‌క్రాస్‌సొసైటి సభ్యులకు ఎన్‌జిఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో ఏవరి పరిధిలో వారు అయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నపిల్లలు పోషకాహార లోపంతో నష్టపోకూడదని వారిని భవిష్యత్తులో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌బిసిసి కో-ఆర్డినేటర్ డా.రేఖ, డా.ప్రసన్నలత, సుజాత పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై గ్రామసభలు

**తుగ్గలి,నవంబరు 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలి,రాంపల్లి,కడమకుంట్ల గ్రామాల్లో 2020-22 రెండేళ్లలో జరిగిన ఉపాధి పనులపై గ్రామ సచివాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభలను నిర్వహించారు. ఉపాధి పనులపై డిఆర్‌పిలు తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించి పలు వివరాలను ఆయా గ్రామాల నుండి గ్రామసభకు వచ్చిన కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాంపల్లిలో ఈసి ప్రదీప్,షేక్షావలి,ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,తుగ్గలిలో టిఏ రామాంజనేయులు,ఫీల్డ్ అసిస్టెంట్ సుంకన్న,కడమకుంట్లలో టిఏ ఆనంద్,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,సీనియర్ మేటీ అశోక్‌నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామచంద్రయ్య ఎన్నిక పట్ల హర్షం

**పత్తికొండ,నవంబరు 5,ప్రభాతవార్త :** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పి రామచంద్రయ్య ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలో మూడురోజుల పాటు జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాలలో పత్తికొండకు చెందిన పి రామచంద్రయ్యను రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎంపిక కావడం జరిగింది. రామచంద్రయ్య ఎన్నిక కావడం పట్ల సిపిఐ మండల,పట్టణ కార్యదర్శులు రాజా సాహెబ్,ఎన్ రామాంజనేయులు,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్,కౌలురైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మప్ప,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్రకుమార్,ఏపి రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు కారన్న,పెద్దఈరన్న,ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య,తాలుక అధ్యక్ష,కార్యదర్శులు నెట్టికంటయ్య,రంగన్నలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ పి రామచంద్రయ్య పేదప్రజలు ,రైతులు,వ్యవసాయ కూలీలు,కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

## శ్రీబాగ్ ఒడంబడిక అమలు చేయాల్సిందే

**– నవంబర్ 16న ఛలో విజయవాడకు రండి**

**పాణ్యం, నవంబర్05, ప్రభాతవార్త ;** రాయలసీమ హక్కులు సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం శ్రీబాగ్ ఒడంబడికను అమలు చేయాల్సిందేనని అక్టోబర్ 1నే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని నెరవాడ, కొణిదేడు గ్రామాల్లో శనివారం ఈ నెల 16న విజయవాడలో జరిగేరాయలసీమ సత్యాగ్రహ దీక్షకు తరలిరావాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి 1953 అక్టోబర్ 1న తెలుగు రాష్ట్రం ఏర్పడిందని, రాయలసీమ హక్కుల పత్రం శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం ఆనాడు రాయలసీమలోనే ఏర్పాటు చేశారని, అయితే తెలంగాణ ప్రాంతం 1956 నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రంలో కలవడంతో ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడి కర్నూలులో ఉన్న రాజధానిని హైదరాబాద్‌కు తరలించి ఆనాడే రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం విడిపోవడంతో 1953 అక్టోబర్ 1న ఏర్పడిన ఆంధ్రరాష్ట్రమే నేడు ఆంధ్రప్రదేశ్‌గా కొనసాగుతోందని రాష్ట్ర అవతరణ వేడుకలు నవంబర్ 1న నిర్వహిస్తూ శ్రీబాగ్ ఒడంబడికను ప్రజలకు తెలియకుండా చేస్తున్నారని, రాయలసీమ హక్కుల పత్రం అమలు కాకుండా చేయడమేనన్నారు. చేసిన నవంబర్ 1న విడిపోయిన జూన్ 2న ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు గత ప్రస్తుత ప్రభుత్వాలు చేస్తూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డ అక్టోబర్ 1ని విస్మరించడం బాధాకరమన్నారు. రాయలసీమ ఎనిమిది జిల్లాలో శ్రీబాగ్ ఒడంబడిక అమలు కోసం ఉద్యమం ఉధృతం చేస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కర్నూలులో హైకోర్టు, విభజన చట్టంలో సాధించుకున్న తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరునగరి, వెలుగొండ ప్రాజెక్టులు పూర్తి చేసి నీటి కేటాయింపులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వై.ఎన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, నెరవాడ ప్రసాదరెడ్డి, ప్రతాపరెడ్డి, నడిపి ఖాసీం, శ్రీనివాసులు, కొణిదేడు గ్రామ గోవిందా శ్రీనివాసరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, మూగన్న తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నేతలపై కక్షసాధింపు చర్యలు తగదు

**– తెదేపా వాణిజ్య సెల్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ**

**ఆలూరు,నవంబరు 5,ప్రభాతవార్త :** తెదేపా నేతలపై కక్షసాధింపు చర్యలు తగదని తెదేపా వాణిజ్య సెల్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ,జిల్లా నాయకులు నరసప్ప,బసప్ప,సోమశేఖర్‌నాయుడులు అన్నారు. శనివారం పట్టణంలో తెదేపా నాయకులతో కలిసి వారు రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ధైర్యంగా ఎదుర్కోలేక రాళ్లదాడి చేయించడం అమానుషమన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం రోజురోజుకు కక్ష్యసాధింపు చర్యలు పె ట్రేగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీకి రాష్ట్ర ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. ఈ ఘటనకు పాల్పడిన దుండగులను అరెస్టు చేసి విచారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్,నాయకులు ముద్దరంగ,మసాల జగన్,రామాంజనేయులు,హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి, జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**పాణ్యం, నవంబర్05, ప్రభాతవార్త ;** ప్రతి మండలంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.మౌలాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పాణ్యం నియోజకవర్గ సమావేశం కాలువ బుగ్గలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ సమావేశం అధ్యక్షులు ఎల్లా వెంకటసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర కార్యవర్గసభ్యులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఫెడరేషన్ బలోపేతానికి పాటుపడాలన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు, అక్రమ అరెస్టులు అధికమయ్యాయని, వాటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలువిఫలం చెందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం కమిటీ కార్యవర్గ సభ్యులు ఓర్వకల్ చంద్రశేఖరగౌడ, గోపాల్, పాణ్యం శ్రీనివాసులు, రమేష్, కల్లూరు విజయ్‌కుమార్, నాగరాజు, శ్యాంబాబు తదితరులు పాల్గన్నారు.

## లోక్‌అదాలత్ ద్వారా సమస్యల సత్వర పరిష్కారం

**చిప్పగిరి,నవంబరు 5,ప్రభాతవార్త :** లోక్‌అదాలత్ ద్వార కేసులు సత్వరంగా పరిష్కరించుకోవచ్చునని ఎస్ఐ మల్లికార్జున ఫిర్యాదుదారులకు సూచించారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లోక్ అదాలత్‌పై ఫిర్యాదుదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న తగాదాలకు కేసులు పెట్టుకుని స్టేషన్ మరియు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం వృధా చేసుకోకుండ రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఇరువైపులా ఫిర్యాదుదారులు రాజీ అయ్యి కేసుల నుంచి బయటపడడానికి లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. అలాగే మండలంలో వాహనాలకు వేసి ఈ-చలానాలు దీర్ఘకాలికంగా పేరుకుపోయాయని,వాహనాలకు వేసిన చలానాలు ప్రతిఒక్కరు పెండింగ్‌లో లేకుండ మీసేవా కేంద్రాల్లో డబ్బులు చెల్లించి రశీదు పొందాలన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెరలు ఐక్యమత్యంతో ఎదగాలి

**హొళగుంద,నవంబరు 5,ప్రభాతవార్త :** వడ్డెరలు ఐక్యమత్యంతో ఎదగాలని వడ్డెర సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఓర్సు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం వడ్డెర సేవా సమితి ఆధ్వర్యంలో మాట్లాడుతూ ఈ నెల 12న జరిగే కార్తీక వనభోజన కార్యక్రమాన్ని వడ్డెర కులస్తులు విజయవంతం చేయాలని వారన్నారు. అలాగే వడ్డెరలు ఐక్యమత్యంతో ఎదగాలని వడ్డెరులను చిన్నచూపు చూస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం వడ్డెరులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎర్రిస్వామి, జిల్లా కార్యదర్శి రామకృష్ణ,వడ్డెర సేవాసమితి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలి

**పాడుబంగ్లా ,నవంబర్ 5 ప్రభాతవార్త :** బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించేలా చూడాలని డాక్టర్ గంగాధర్ ఆశా కార్యకర్తలకు సూచించారు. జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆశా కార్యకర్తలకు హెచ్‌బివైసి (హోమ్ బేస్డ్ కేర్ ఫార్ ఎంగ్ చైల్డ్) కిట్లు అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు కేవలం తల్లి పాలు మాత్రమే అందిచాలని, బిడ్డకు ఆరు నెలలు పూరైన తరువాత అదనపు ఆహారం ఇచ్చే విదంగా తల్లులకు తెలియజే యాలన్నారు. పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆశ కార్యకర్తలు గృహ సందర్శన సమయంలో 3 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలో పెరుగుదల, మానసిక పెరుగుదల,దృష్టిలోపం, ఏదైనా వస్తువును చూసినపుడు స్పందించడం వంటివి ఈ కిట్స్ ద్వారా గుర్తించవచ్చాన్నారు. పిల్లల వైకల్యాలను ఆశాకార్యకర్తలు గుర్తించి వైద్యులకు తెలియజేయాలన్నారు.ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు గర్భిణులపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. గర్భిణీలు కాన్పులు అయ్యే వరకు పర్యవేక్షణ సాగిస్తూ పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. ప్రతి తల్లికి రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా తల్లులు తీసుకోవాల్సిన ఆహార నియమాలపై అవగాహన కల్పించాలని గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్యాధికారి డాక్టర్ సభా, హెల్త్‌సూపర్‌వైజర్లు రాముడు, విజయలక్ష్మమ్మ, ఎంఎల్‌హెచ్‌పి కల్పన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ప్రతి రోజు స్పందన కార్యక్రమం నిర్వహించాలి - డిప్యూటీ సిఈఓ

**జూపాడుబంగ్లా ,నవంబర్ 5 ప్రభాతవార్త :** గ్రామ,వార్డు సచివాలయాల్లో ప్రతి రోజు సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉమ్మడి జిల్లాల డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి ఆదేశించారు. మండలంలోని తర్తూరు గ్రామ సచివాలయాలన్ని శనివారం ఉదయం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. అదే విధంగా సచివాలయంలో ప్రభుత్వం ప్రజలకు అందేంచే సేవలపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ఖచ్చితంగా ఉదయం, మద్యాహ్నం, సాయంత్రం బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే వాలెంటీర్లు వారంలో మూడు రోజులు బయోమెట్రిక్ వేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు జాబితాను బోర్డుపై డిస్‌ప్లే చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మంజులా వాణి,ఈఓపిఆర్‌డి మణిమంజరి, సర్పంచ్ నాగిరెడ్డి, కార్యదర్శి శరత్, సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి, మొక్కజొన్న పంటలపై సాధారణ పంటకోత ప్రయోగం

**గడివేముల, నవంబర్05, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలోని చన్నకపల్లె రెవెన్యూ గ్రామంలో పత్తి, మొక్కజొన్న పంటలపై శనివారం నాడు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో సాధారణ పంటకో ప్రయోగం చేశారు. గ్రామానికి చెందిన దాసరి నారాయణ రైతు పొలంలో పత్తి పంటపై గొల్ల రామక్రిష్ణ రైతు పొలంలో మొక్కజొన్న పంటపై సాధారణ పంట కోత ప్రయోగం చేశారు. పత్తి పంట 10/10 చదరపు మీటర్లలో 4.585 కేజీ, మొక్కజొన్నపై 5/5 చదరపు మీటర్లలో 10.030 కేజీల దిగుబడి వచ్చింది. ఈ పంట కోత ప్రయోగంలో రైతులకు ఆశించిన దిగుబడి రాకపోవచ్చని గ్రహించారు. దీనికి గల కారణం అధిక వర్షపాతం, తెగుళ్ల వల్ల దిగుబడి తగ్గిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ గణాంకశాఖ అధికారి ఎల్లాగౌడ్, బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు మాధవీలత, రామక్రిష్ణ, ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ అధికారి బాలమురళీ, గ్రామ తలారి మహ్మద్‌బాషా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 8న భోగేశ్వరాలయం మూసివేత

**గడివేముల, నవంబర్05, ప్రభాతవార్త ;** మండలంలోని ఎర్రమల కొండల్లో వెలిసిన శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయాన్ని ఈనెల 8న చంద్రగ్రహణం సందర్భంగా మూసివేస్తున్నట్లు ప్రధాన అర్చకులు శ్యామ్‌సుందర్‌శర్మ తెలిపారు. కార్తీక మాసం పౌర్ణమి మంగళవారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ తలుపులు మూసివేసి భక్తులకు దర్శనం నిలిపివేసాత్మన్నారు. 9న ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం దుర్గా సమేత భోగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తున్నట్లు చెప్పారు.

## మృతిచెందిన డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**మంత్రాలయం,నవంబర్ 5,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ గత నెల 28న కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రంజాన్ కుటుంబ సభ్యులను ఆదుకునే నిమిత్తం మంత్రాలయంకు చెందిన ట్రావెల్స్ యూనియన్ నాయకులు తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని శనివారం రంజాన్ భార్య అయిన గౌసియాకు అందజేశారు.డ్రైవర్లు అందరూ కలిసి పోగుచేసిన రూ.65,000 నగదును అందించారు.మృతుడు డ్రైవర్ రంజాన్ కుటుంబానికి ఎల్లప్పుడూ అ ండగా ఉంటామని డ్రైవర్లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వడ్డే నారాయణ,పెట్రోల్‌బంక్ శీను,రవిస్వామి,సాంబశివ గౌడ్,హజరత్ వలి,అమీన్ భాషా,నరేష్,నరసింహ,రఘు,వెంకటేష్,ఈషా, అంజి,శీను,నాగేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసాకు నమోదు చేసుకోండి : ఏఓ సురేష్‌బాబు

**దేవనకొండ,నవంబరు 5,ప్రభాతవార్త :** రైతుభరోసా 2022-23కు సంబంధించి రైతుభరోసా డబ్బులు పడని రైతులకు గ్రీవెన్స్ నమోదు చేయుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు శనివారం విలేకర్లకు తెలిపారు. రైతుభరోసా డబ్బులు పడని మరియు కొత్తగా పాస్‌బుక్ చేసుకున్న రైతులు, కౌలుకార్డు ఉన్న రైతులు రైతుభరోసా కేంద్రం వద్దకు వచ్చి నమోదు చేసుకోవాలన్నారు. పిఎం కిసాన్,ఈకెవైసి ఈ నెల 20వ తేదీవరకు గడువు పెంచడం జరిగిందన్నారు. భూ యజమాని చనిపోయిన రైతు స్థానంలో మరణ ధృవీకరణ పత్రం నామినీకి ఫ్యామిలీమెంబర్స్ ధృవీకరణ పత్రంతో సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ దగ్గర ఈకెవైసి చేయించుకోవడానికి అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

**దేవనకొండ,నవంబరు 5,ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని,నవంబర్ 7వ తేదీన జిల్లా వ్యాప్తంగా సచివాలయాల ముందు జరిగే ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి,సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సిపిఐ పట్టణ సమితి కార్యదర్శి ఎం.నెట్టేకల్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ దేవనకొండ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాల వలన సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో తీవ్రంగా నష్టం జరిగితే వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ అధికారులు ఏ మాత్రం నష్టం జరగలేదని రిపోర్టు ఇవ్వడం భాదాకరమైప విషయం అన్నారు. క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించిన ఏ ఒక్క అధికారి కూడా ఇంతవరకు కనిపించలేదన్నారు. రైతులకు జరిగిన పంటల నష్టాన్ని అంచనా వేయడంలో కూడా అధికారులు మీనమేషాలు లెక్కించడం భాదాకరమన్నారు. ఉల్లి,మిరప పంటలకు ఎకరాకు రూ.60వేలు,పత్తి,వేరుశనగ,టమాట,ఆముదం తదితర పంటలకు ఎకరాకు రూ.40వేలు పరిహారంగా ఇవ్వాలన్నారు. 2022 ఖరీఫ్ నందు రైతులు తీసుకున్న అప్పులు మాఫీ చేయాలన్నారు. నకిలీ విత్తనాలు వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర కరువు బృందం నష్టపోయిన పంటలను పరిశీలించి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని తెలిపారు. పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.10వేలు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు రామాంజినేయులు,వెంటేశ్వరులు,వెంకట రాముడు,రంగన్న,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సమస్యలపై ఉద్యమానికి సిద్ధం కండి

**పత్తికొండ,నవంబరు 5,ప్రభాతవార్త :** విద్యార్థి సమస్యలపై ఉద్యమానికి సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అన్నారు. శనివారం పట్టణంలోని కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి భవనం నందు ఎస్ఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశం వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అబ్దుల్లా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ప్రభుత్వం రాక ముందు విద్య పట్ల అనేక హామీలు ఇచ్చారు. మద్యాహ్న భోజన పథకంలో సరైన పోషకాలు కల్పించకపోవడం మద్యాహ్న పథకంలో సన్నబియ్యం ఇస్తామని ప్రతి ప్రభుత్వ హైస్కూల్‌లో,హాస్టళ్లలో ఉన్న సన్న బియ్యం కల్పిస్తామని చెప్పి కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లలో కాస్మొటిక్ చార్జీలు పెంచాలని,చలికాలం హాస్టల్‌లో ఉన్నటువంటి విద్యార్థులకు సరైన దుప్పటి లేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే హాస్టల్‌కు సరైన కిటికీలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పత్తికొండ నుంచి మారెళ్ల వరకు విద్యార్థి బస్సు కొనసాగించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెగ్యులర్ మ్యాథ్స్ లెక్చరర్‌ని నియమించాలన్నారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా వినోద్,మండల అధ్యక్షులుగా జావిద్, ఉపాధ్యక్షులుగ విష్ణు,రాజేశ్వరి,ఖురాన్,ఆదర్శ,నరసింహ,సహాయ కార్యదర్శి కోటి,నాగార్జున,రఫీతో పాటు 15మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని సమిష్టిగా కాపాడుకుందాం - ఏపి వ్యవసాయ కార్మిక సంఘం

**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త :** నిరుపేదల ఆకలిని తీర్చే ఉపాధిహామీ పథకాన్ని సమిష్టిగా కాపాడుకుందామని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకులు వెంకటరాముడు,కే.వి.నారాయణ,సిపిఎం జిల్లానాయకులు నగేష్ అన్నారు.స్థానిక లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శనివారం వ్యవసాయ కార్మికులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పరీరక్ష ణకై దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనలో కార్మికులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నేడు యువతను విస్మరిస్తున్నాయన్నారు.అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల కమిటీ అధ్యక్షులుగా రామాంజనేయులు,కార్యదర్శిగా మధు,ఉపాధ్యక్షులుగా నాగార్జున,సహాయకార్యదర్శిగా చంద్ర,కమిటీ సభ్యులుగా చిన్నవెంకటన్న,వెంకటరాముడు,బ్రహ్మం,బజారమ్మ,ప్రకాష్‌రామాంజనేయులు,పుల్లయ్య,శ్రీనివాసులు,రాముడు,సోమరాజు,రాములమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పెండింగ్ చలానాలు కట్టి సహకరించండి : ఎస్సై

**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త :** స్థానిక సర్కిల్ కార్యాలయం ఎదుట శనివారం వెల్దుర్తి ఎస్సై రామమోహన్‌రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు.వాహనాల తనిఖీ నిర్వహించి పెండింగ్ చలానాలు ఉన్న వాహనదారుల నుంచి జరిమానను ఆన్‌లైన్ ద్వార వసూలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వాహనదారులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న చలానాలను కట్టి పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.కుటుంబసభ్యులతో కలిసి ఎక్కడికైనా వెళ్లే సమయంలో ఇబ్బందులకు గురి కాకుండా ఎప్పటికప్పుడే చలానాలను కట్టేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై ,హెడ్‌కానిస్టేబుల్స్ ,పిసిలు,హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తలేని గ్రామంగా తీర్చిదిద్దుతా

:- సర్పంచ్ చాముండేశ్వరి



చెత్తసైకిళ్లను పంచాయతీ సిబ్బందికి అందచేస్తున్న యువనేత ఎస్‌కె గిరి

**హొళగుంద,నవంబరు 5,ప్రభాతవార్త :** చెత్తలేని గ్రామంగా తీర్చుదిద్దుతామని ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఎల్లార్తి గ్రామ పంచాయతీకి జగనన్న స్వచ్ఛసంకల్పం కింద ప్రభుత్వం తడి-పొడి చెత్తను తీసుకెళ్లే మూడుసైకిళ్లను అందచేసిందన్నారు. ఎల్లార్తి గ్రామప్రజలు తడి చెత్తను వేరుగా,పొడి చెత్తను వేరుగా చేసి చెత్త సైకిళ్లలో వేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు మీ ఇంటివద్దకే వచ్చి తడి,పొడి చెత్తను తీసుకెళ్తారన్నారు. గ్రామంలో చెత్తను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండ ప్రభుత్వ అందించిన కుండీలలో చెత్తను పంచాయతీ కార్మికులకు సహకరించాలన్నారు. అలాగే ప్రతిఒక్కరు తమ ఇంటి పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. పరిశుభ్రత లేనిచోట డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ రోగాలు సోకవచ్చని కావున మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన భాద్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. యువనేత ఎస్‌కె గిరి,శంక్రీ, మల్లి,వార్డుమెంబర్ ఈరన్న,కాలింగ లు పాల్గొన్నారు.

## రైతు భరోసా అందని రైతులకు మరో అవకాశం

**తుగ్గలి,నవంబరు 5,ప్రభాతవార్త :** రైతుభరోసా అందని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీవెన్స్ నమోదు చేయుటకు మరో అవకాశం కల్పించిందని ఏఓ పవన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు 2022-23కి సంబంధించిన రైతుభరోసా పథకానికి అర్హత ఉండి అప్లై చేయని రైతులు లేదా కొత్త పాస్ పుస్తకాలు చేయించుకున్న రైతులు రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్,బ్యాంక్ అకౌంట్,రేషన్‌కార్డుల జిరాక్స్,ఫోన్‌నంబర్‌తో ఆర్‌బికె కేంద్రానికి వచ్చి నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం రైతులకు గ్రీన్ లెవెన్ నమోదు చేయుటకు మరో అవకాశం కల్పించిందన్నారు. ఒకవేళ భూ యజమాని యడల అతని మరణ ధృవీకరణ పత్రం నామినీకి సంబంధించిన వివరాలు ఫ్యామిలీమెం బర్స్ సర్టిఫికేట్ మరియు లాయర్ అఫిడవిట్‌లతో రైతుభ రోసా కేంద్రాన్ని సంప్రదించి రైతుభరోసాకు నమోదు చేసు కోవాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వెన్నపూస రవీంద్రారెడ్డి గెలిపించుకుందాం


**నందికొట్కూరు,నవంబర్ 5,ప్రభాతవార్త:** వై.యస్.ఆర్.సి.పి. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించుకుందామని 1వ వార్డు కౌన్సిలర్ చిన్నరాజు, వైకాపా నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రులకు కరపత్రాల ద్వారా చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు ఈ నెల 7వ తేదీ చివరి తేదీ కాబట్టి అర్హులైన వారందరు వెంటనే ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి పుట్టగతులుండవు

**పత్తికొండ,నవంబర్5,ప్రభాతవార్త:** కురుబ కులానికి బీసీ బీగా ఉన్న మాదాశి,మాదారి కురువ కులాల వారికి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేస్తే ఖబర్దార్ అని ఎంఎస్‌ఎస్పీ రాష్ట్ర నాయకులు సుభాష్ చంద్రబోస్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు,జల్లా నాయకులు పులికొండ,రవికుమార్‌లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కురుబ కులానికి చెందిన వారు బీసీ బీ గా ఉన్నారన్నారు. మాదాశి,మాదారి కులాల వారికి ఎస్సీ సర్టిఫికెట్ జారీ చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పుట్టగతులుండవని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని నిజమైన కులాల వారికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వారు ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టి ప్రభుత్వాన్ని అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.అదే విధంగా ఈ ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాలలో నిజమైన మాదాశి,మాదారి కురువలు ఉంటే అంటరానితనం,కులవివక్షత,ఆలయ ప్రవేశాలు లేకుండా సాంఘిక బహిష్కరణకు గురవుతుంటే అలాంటి వారికి ఎస్సీ సర్టిఫికెట్ మంజూరుచేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.అలా కాకుండా ఈ ప్రాంతంలో కురుబ బీసీ బీ గా ఉన్నారన్నారు.ఆర్థికంగా,సామాజికంగా ,సాంఘికంగా ఎలాంటి కులవివక్షత,అంటరానితనంలేని వారు మాదాశి,మాదారి కులం కొంత మంది ఈ ప్రాంతంలో సర్టిఫికెట్ తీసుకోవడానికి దరఖాస్తు చేసుకుంటున్నరన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి అన్ని కులాలతో ఏకమై ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు దశలవారిగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం పత్తికొండ తహసీల్దార్ కార్యాలయ సీనియర్ సహాయకుడు రాముడికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్,బాలు,మహేష్,రంగస్వామి,ధనుంజయ,వీరేష్,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణనందిలో ప్రత్యేక పూజలు విశ్రాంతి డిఎఫ్ఓ

**బండిఆత్మకూరు, నవంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కృష్ణనంది దేవస్థానంలో విశ్రాంతి డిఎఫ్ఓ జయచంద్రారెడ్డి దంపతులు ఏపీ అసెంబ్లీ చీఫ్‌విఫ్ ఓఎస్‌డి ప్రభాకర్ దంపతులు శ్రీభవానీ సమేత విష్ణునందీశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు గోత్రనామాలతో ఇరువురి దంపతులచేత స్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టత గురించి వివరించారు. సర్పంచ్ పల్లె నాగమణి, పల్లె సోమశేఖర్‌రెడ్డి వారిని ఘనంగా సత్కరించారు.



## సాంకేతిక విద్య నేటి విద్యార్థులకు ఎంతో అవసరం : జిల్లా జడ్జి

### - కంప్యూటర్‌ను పాఠశాలకు వితరణగా ఇచ్చిన రైల్వే ఉద్యోగి

**నంద్యాల, నవంబరు 5, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలతో పాటు విద్యను కూడ సులభతరంగా అర్థమయ్యే రితీలో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని జోడించి సాంకేతిక విద్యను నేటి విద్యార్థులకు ఎంతో అవసరమని నంద్యాల జిల్లా జడ్జి బి అర్చన పేర్కొన్నారు. శనివారం నంద్యాల మండలలో పెద్ద కొట్టాల ఎస్సీ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రైల్వే స్టేషన్ మాస్టర్ వెంకటాద్రి దొరస్వామి నిలీమా స్వర్ణలత దంపతులు కంప్యూ టరును వితరణగా ఇచ్చారు. ఎంఇఓ బ్రహ్మం అధ్వర్యంలో ఈప్రత్యేక కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఉచిత శిక్షణ కొరకు గ్రామానికి చెందిన సమతా హిజ్రాల హక్కుల పోరాట సమితి నాయకుడు పెడిసేల విజయ్‌కుమార్ సమక్షంలో కంప్యూ టర్‌ను జిల్లా జడ్జి అర్చన ప్రారంభించారు. విద్యార్థు లనుద్దేశించి మాట్లాడారు. రాబోయే రోజులో అంతా కంప్యూటర్ యుగమేనని చిన్నత నం నుంచే కంప్యూటర్ పరిజ్ఞానం చాల అవసరమని అందుకు ప్రతిపాఠశాలలోను కంప్యూటర్ విద్యతో పాటు నైతిక విలువలు కూడ నేర్పించాలని సూచించారు. అంగన్‌వాడీ విద్యార్థులకు అటవస్తువులను జడ్జి అందించారు.కంప్యూటర్ ఇచ్చిన రైల్వేస్టేషన్ మాస్టర్ దొరస్వామి, నీలిమా దంపతులతో పాటు పాఠశాల స్థలదాత నంద్యాల శేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. గ్రామ



కంప్యూటర్‌ను ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి

ప్రసిడెంట్ రాముడు, వైస్ ప్రసిడెంట్ శీలం శివనాగిరెడ్డి, ఎమ్మెల్యే, ఎంపీ చొరవతో ఎస్సీ కాలనీకి మినరల్ వాటర్ మంజూరు చేయించేందుకు కృషిచేస్తానని తెలిపారు. కంప్యూటర్ దాత దొరస్వామి మాట్లాడుతూ మేం చదువుకునే రోజుల్లో ఇన్ని సౌకర్యాలు ఉండేవి కావని విద్యార్థులు కష్టపడి చదివి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. భవిష్యత్తులో పేదలకు సహాయం చేసే మనస్థత్వం అందరికి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ భార్గవి, హెచ్ఎం స్వప్న కుమారి, రాముడు, భాస్కర్‌రెడ్డి, బెల్లం రాజ్‌కుమార్, నాగపుల్లమ్మ, బండి పేతురు, అంగన్‌వాడీ టీచర్ మిరియమ్మ, ఆశా వర్కర్ మరియమ్మ, జడ్జి సిసి రామచంద్రారెడ్డితో పాటు గ్రామ పెద్దలు, ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థిదశలో చట్టాలపై అవగాహణ చాలా ముఖ్యం

### -జూనియర్ సివిల్ జడ్జి

**కోవెలకుంట్ల,నవంబరు 5,ప్రభాతవార్త :** మనిషీ జీవితములో విద్యార్థి దశ చాలా విలువైనదని ఇందులో పునాది సక్రమంగా ఉంటు చట్టాల గురి౦చి తెలుసు కుంటే జీవితమ ఉన్నత శిఖరాలకు అదిరోహిస్తారని జూనియర్ సివిల్‌జడ్జి షేక్.అబ్దుల్ రహామాన్ విద్యార్థులకు సూచించారు. శనివారము స్థానిక గోటూరు జూనియర్ కాలేజిలో న్యాయవిజ్ఞాన సదస్సు ప్రిన్సుపల్ కెవి .సుబ్బారెడ్డి బార్ అసోషియేషన్ అధ్యక్షులు అరికట్ల. మల్లికార్జునరెడ్డి సినియర్ లాయరు జియల్ నరసింహుడు అధ్యక్షతన నిర్వహించారు.ఇందులో పాల్గొన్న కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్‌ర





హామాన్ మాట్లాడుతూ విద్యార్థి దశలో చట్టాలు గురించి తెలుసుకుంటే జీవితము ఎవరికి హానీ చెయ్యరని చెప్పారు.ముఖ్యంగా ర్యాగింగ్ అనే చాలా బయంకమైనదని చెప్పారు. ఈ బూతంతో చాలా అసువులు బాశారని చెప్పారు. ఇక్కడ అలాంటి లేదే కాని ఇక్కడ నుండి బయట కాలేజిలకు వెళ్లినప్పుడు కూడా దానికి దూరంగా ఉండాలని కోరారు. గోటూరు కాలేజి క్రమ శిక్షణకుమారు పేరని ఇక్కడ విద్యను అభ్యసించిన వారు చాలా విద్యాస్థులు మంచి పోజీషన్‌లో ఉన్నారని చెప్పారు. అందుకే ఇక్కడి న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశామని చెప్పారు.రా ్యగింగ్ బూతము వల్ల చాలా మంది విద్యార్థులు జీవితాలు చిన్నాబిన్నము కావడము జరిగిందని చెప్పారు. ర్యాగింగ్ వల్ల చాలా మంది జైలు పాలు కావడమే కాకుండా జీవితము ఎందుకు పనికి రాకుండా పోయారని చెప్పారు.అలాగే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసన్సు తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి అదారము లేకుండా వాహనాలు నడుపుట వల్లప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారున అది తీసుకుంటే వాటి నిబందనలు తెలుస్తాయని చెప్పారు.అలాగే చట్టము వాటి సెక్షన్‌లపై ప్రతి ఒక్కరు అవగాహణ కలిగి ఉండాలని చెప్పారు.అవి తెలుసుకుంటే మనకు అనుకోకుండా ఎదురైన సమస్యలను దౌర్యము ఎదుర్కొన వచ్చని చెప్పారు.

## 7వ తేదిన ఏపీపీఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నంద్యాల విద్య, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు 5 క్యాటగిరి పోస్టుల ఎంపిక కోసం ఈనెల 7న జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని డిఆర్వో మల్లిఖార్జున, అడ్మి స్ట్రేటివ్ అఫీసర్ కెవి శ్రీనివాసులు తెలిపారు. నోటిఫికేషన్ నం.13,17,19,20,21,/2021 సంబంధించిన పరీక్షలు ఏర్పాట్ల కోసం డిఆర్వో కార్యాలయంలో శనివారం కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఏపీపీఎస్‌సి సెక్షన్ అధికారి వెంకటరమణ, లైనింగ్ అఫీసర్, సిఐ, ఎస్ఐలు, హెల్త్ డిపార్టు మెంటు అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నంద్యాల్లో అయ్యలూరుమెట్ట ప్రాంతంలో ఉన్న ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల, పట్టణంలో ఉన్న మున్సిపల్ టౌన్ హాల్ దగ్గరవున్న శ్రీరామకృష్ణ డిగ్రీ, అండ్ పిజి కళాశాల యందు ఈ పరీక్షలు నిర వ్రహిస్తారు. ఈపరీక్ష కంప్యూటర్ బేస్డ్ పరీక్షగా ఉంటుది. పరీక్షకు సుమారు 110 విద్యార్థులు హాజరవుతారు. పరీక్ష అన్‌లైన్‌లో 9.30 నుంచి 12.00 గంటలకు నిర్వహిస్తున్నందున పరీక్షకు హాజరయ్యే వారు ఉదయం 9 లోపు పరీక్ష కేంద్రానికి హాజరుకా వాలని వారు పేర్కొన్నారు. అలస్యం అయినా వారే బాద్యులుగా ఉంటారని పేర్కొన్నారు.

## 15 రోజుల్లో 5 లక్షల మంది హిందువులను చేర్చుకుంటాం

**ఆదోనిటౌన్, నవంబర్05, ప్రభాతవార్త ;** నవంబర్ 6 నుంచి ప్రారంభమయ్యే 15 రోజుల్లో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర 4 వేల గ్రామాలకు చేరుకోవడం ద్వారా 5 లక్షల మందికి పైగా హిందువులను చేర్చుకుంటామని రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీ, రాష్ట్ర సహ కార్యదర్శి ప్రాణేష్, రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ్ సుబ్బన్న తెలిపారు. ఈ మేరకు శనివారం ఆదోని అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 నాటికి విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 యేళ్ల పూర్తవుతాయని, ఇందుకోసం షష్టి పూర్తి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నందిరెడ్డి సాయిరెడ్డి తెలిపారు. దీన్ని రాష్ట్రవ్యాప్తం చేసేందుకు నవంబర్ 6 నుంచి నవంబర్ 20వ తేదీ వరకు సమాజంలోని ప్రతి కులం, మతం వారిని కలుస్తామన్నారు. వారిని హిందూ సమాజం మరియు జాతీయ ప్రయోజనాలతో అనుసంధానిస్తామన్నారు. ప్రచారంలో ప్రముఖ రంగాలకు చెందిన వ్యక్తులను కలపడానికి ప్రత్యేక బృందాలు కూడా ఏర్పాటు చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఆదోని జిల్లా హిత చింతక్ అభియాన్ దేవేంద్రకుమార్, ఉపాధ్యక్షులు భీమిరెడ్డి, తలారి ఆంజనేయులు, సహ కార్యదర్శి కిరణ్‌వర్మ, ఆదోని నగర అభియాన్ పంపాపతి, జిల్లా కార్యదర్శి హనుమంతరెడ్డి, నగర అధ్యక్షులు ఈరన్నరావు, నగర ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, భాస్కర్, సహ కార్యదర్శులు నాగేంద్ర, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## వర్గ విముక్తి పోరాటమే అమరవీరులకు మనం ఇచ్చే ఘన నివాళి

**ఆదోనిటౌన్, నవంబర్05, ప్రభాతవార్త ;** భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ప్రజాయుద్ధంలో పోరాడుతూ నేలకొరిగిన అమరవీరులను స్మరిస్తూ నేడు ఏఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదోనిలో మహల్తీ ఫంక్షన్ హాలులో కామ్రేడ్ గంగన్న, కామ్రేడ్ సుజ్ఞానమ్మ అధ్యక్షతన స్మారక సభ నిర్వహించారు. ఈ సభ ప్రారంభానికి ముందు అమరవీరుల స్థూపానికి అందరూ జోహార్లు తెలియజేస్తూ నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సభలో ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు కరీంబాషా మాట్లాడుతూ ప్రజాయుద్ధంలో అమరులైన ప్రతిఒక్కరినీ తలుస్తూ నవంబర్ మాసమంతా అమరవీరుల స్మారక వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఇక్కడ ప్రజా పోరాటాల్లో అమరులైన కామ్రేడ్ ఉల్లిగడ్డల వీరన్న, కామ్రేడ్ సి.హెచ్.రంగయ్యతో పాటు అమరులైన వారందరికీ జోహార్లు తెలియజేశారు. రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంతరెడ్డి మాట్లాడుతూ అమరుల త్యాగాల స్ఫూర్తితో ఇక్కడ ఉన్న కరువు, వలసలు ఆగేంతవరకు అందరం కలిసి పోరాడుదామన్నారు. మనకు రావాల్సిన నీటివాటా, నిధుల వాటా, ఉద్యోగాల వాటా కోసం పోరాడుతూనే నేలకొరిగిన అమరవీరుల త్యాగాలు మనకు ఆదర్శంగా ఉన్నాయన్నారు. ఆ ఆదర్శాలు మనల్ని ఉద్యమంలో బలంగా నిలబడేందుకు మార్గదర్శకంగా ఉన్నాయన్నారు. వారు త్యాగాల వెలుగులో మన ప్రాంత హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు సుజ్ఞానమ్మ, సీమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవివర్మ, పీడీఎస్‌యూ కర్నూలు జిల్లా కోశాధికారి సోమశేఖర్, నాయకులు బాలు, రాజ్‌కుమార్, అనిల్, కళావతి, శాంతరాజు, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై యువకునికి గాయాలు

**మిడుతూరు, నవంబర్05, ప్రభాతవార్త ;** మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి అనే యువకుడు విద్యుత్‌షాక్‌కు గురై తీవ్ర గాయాలు కాగా కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చింతపల్లి గ్రామానికి చెందిన యువకుడు మితూరులో పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. కాగా బాధితుడు శనివారం తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా తన వద్ద ఉన్న గుంటిక విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కింద పడిపోయారు. సమీపంలో పొలంలో పనులు చేస్తున్న వ్యక్తులు గమనించి వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం మిడుతూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స చేసి మధుసూదన్‌రెడ్డిని మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పొలంలో విద్యుత్ తీగలు కిందకు వేలాడడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని బాధితుడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.

## చంద్రబాబునాయుడుపై జరిగిన రాళ్ల దాడి చేయడం దారుణం

**కౌతాళం, నవంబర్05, ప్రభాతవార్త ;** మాజీ సీఎం చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై రాళ్ల దాడి దారుణమని, ఇది వైసీపీ రౌడీ రాజకీయానికి పరాకాష్ట అని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, జిల్లా రైతు కారయదర్శి వెంకటపతిరాజు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడుతూ ప్రజానాయకుడి ప్రభంజనాన్ని చూసి అధికార పార్టీకి భయం పుట్టుకొందన్నారు.. ఎదురుగా వచ్చి నిలబడే ధైర్యం లేకనే చీకట్లో రాళ్ల దాడి చేసే దుస్థితికి వైసీపీ ప్రభుత్వం, నాయకులు దిగజారిపోయారన్నారు. విద్యుత్ సరఫరా తీయించి దాడి చేశారను అంటే దీని వెనక పెద్ద కుట్రే ఉందని, చంద్రబాబునాయుడిపై హత్యాయత్నానికి కుట్ర జరుగుతోందా అని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, దాడికి పాల్పడిన వైసీపీ రౌడీలను శిక్షించాలన్నారు.

## ప్రతిపక్ష నాయకునిపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై చేయడమే

**నందికొట్కూరు,నవంబర్ 5,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుపై దాడి చేయడమంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని టి.డి.పి.నియోజకవర్గం ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి అన్నారు.శనివారం చంద్రబాబునాయుడిపై దాడిని ఖండిస్తూ డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో





జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయబాస్కర్‌రెడ్డిపై రాళ్ళ దాడి చేయించారని,అదే రౌడీళ్ళ సంస్కృతిని ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తూన్నారన్నారు. ఈ రౌడీల రాఆజ్యం నుండి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని 2024 చంద్రబాబుకు పట్టం కట్టేందుకు సిద్దం అయ్యారని అప్పుడే ప్రజాస్వామ్య పాలన ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్‌నాయుడు, మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, ఐటిడిపి అధ్యక్షులు ముర్తుజావలి, మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షకీల్‌అహ్మమ్మద్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు జాకీర్‌హుశ్శేన్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధపూజారికి ఆర్థిక చేయూత

### - పక్కా ఇళ్లు మంజూరు చేయండి

**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త :** గత కొద్దినెలల కిందట ఒకే రేషన్‌కార్డులో ఒక ఓఏపి,ఒక విడో ఫించన్(ఇద్దరికి) ఫించన్ ఇవ్వకూడదనే నిబంధనతో 93 సంవత్సరాల వయస్సు ఉన్న వృద్ధపూజారి దుగ్గిశాంతయ్యకు వచ్చే ఫించన్‌ను రద్దు చేసిన సంఘటన మండలంలోని రామళ్లకోట గ్రామంలో చోటుచేసుకుంది.ఈ విషయాన్ని తెలుసుకున్న వెల్దుర్తి పట్టణానికి చెందిన హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహనాయుడు ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటివరకు ప్రతి నెల తన శాయశక్తులా ఆ పెద్దాయనకు ప్రతి నెల రామళ్లకోట గ్రామానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగానే శనివారం గ్రామానికి వెళ్లి కొంత నగదును ఆయన అందించారు.సంఘసేవకులకు విషయం తెలిపి వారి ద్వార సైతం ఆ వృద్ధ పూజారికి సహాయం చేయించారు.ఇటీవల కురిసిన వానకు ఇంట్లో ఒక భాగం పడిపోవడంతో ఉండేందుకు సైతం ఇబ్బందులు పడుతూ ఆలయంలో జీవనం సాగిస్తున్నారు. దీనస్థితిలో ఉన్న ఆ పెద్దాయనకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలని హరిసింహనాయుడు ఈ సందర్బంగా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు చిన్నారి బాబు అర్‌హాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరప్పయ్య స్వామి 414వ జయంతి

**బనగానపల్లెరూరల్,నవంబర్5,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో కాలజ్ఞాని శ్రీ వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 414వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీ వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 15వ శతాబ్ధంలో తన తొమ్మిదేళ్ల వయస్సులో బనగానపల్లెకు వచ్చి గరిమిరెడ్డి అచ్చమ్మ ఇంటిలో పశువుల కాపరిగా చేరి యుక్తవయస్సు వచ్చేవరకు ఇక్కడే నివాసించారు.ఆవుల మందను సమీపంలోని రవ్వలకొండ పైకి తీసుకువెళ్లి అక్కడే ఒక గుహలో కాలజ్ఞానం రచించారు.అందుకే బనగానపల్లె బ్రహ్మంగారు నడయాడిన ప్రసిద్ధ పుణ్యస్థలిగా పేరు గాంచింది.బ్రహ్మంగారు ఇక్కడ నివాసముండి కాలజ్ఞానం రచించడమే కాకుండా తాను కందిమల్లయ్యపల్లెకు వెళ్లేటప్పుడు ఇక్కడే జుర్రేరువాగు ఒడ్డున ఒక శివలింగ ప్రతిష్ఠ గావించారు.అది ప్రస్తుతం ఆ ప్రాంతం నేలమఠంగాను,ఆయన నివాసమున్న స్థలం అచ్చమాంబ మఠంగా ప్రసిద్ధి చెందాయి.ప్రతిఏటా ఇక్కడ బ్రహ్మంగారి ఆరాధన,జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.శనివారం 414 జయంతి సందర్భంగా నేలమఠంలో,చింతమాను మఠంలో ఆలయ అర్చకులు శ్రీనివాసాచారి,చిరంజీవి ఆచారిల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుక తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున హాజరుకాగా వారికి అన్నదాన వితరణ గావించారు.

## లోన్‌యాప్స్, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

**గడివేముల, నవంబర్05, ప్రభాతవార్త ;** మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో శనివారం నాడు గడివేముల ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫేక్ లోన్ యాప్స్‌పై అప్రమత్తంగా ఉండలన్నారు. చిన్నపిల్లలకు మోటార్ సైకిల్‌లు ఇవ్వరాదని, రోడ్డు ప్రమాదాల జరగకుండా తీసుకోవాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారంఇవ్వాలన్నారు. మంచి నడవడికితో కలిసిగట్టుగా గ్రామంలో శాంతియుతంగా ఉండాలని, ఎలాంటి గొడవలు, అల్లర్లకు పాల్పడరాదన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరు కృషిచేయాలి

**నంద్యాల హాస్పటల్, నవంబరు 5, ప్రభాతవార్త:** అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరు కృషిచేయాలని ఎస్బీఐ రీజినల్ మేనేజర్ టి శ్రీనివాస్ అన్నారు. విజిలెన్స్ అవేర్నెస్ వార్షికోత్సవంలో భాగంగా శనివారం నంద్యాలలోని ఎస్‌బిఐ ఉద్యోగులు శ్రీనివాస సెంటర్ నుంచి చందనా బ్రదర్స్ అర్చీ, రామకృష్ణ స్కూల్, రైతు బజార్, రాజ్ టాకీస్, పద్మావతీనగర్‌లో ఉన్న ఎస్‌బిఐ రీజినల్ బ్యాంకు వరకు రా ్యలీ నిర్వహించారు. ప్రతిఒక్కరు చైతన్య వంతులైతేనే అవినీతిని అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో నంద్యాల బ్రాంచి శాఖ చీఫ్ మేనేజర్ యస్‌వి యస్ ప్రసాద్‌రెడ్డి, ఎస్ ఎం ఈ శాఖ చీఫ్ మేనేజర్ జి సురేష్, యునియన్ లీడర్ టి వెంకటేశ్వర్లు, బ్యాంకు ఉద్యోగులు, రీజినల్ అఫీసు ఉద్యోగులు పాల్గొన్నారు.

## శిల్పాపై అభిమానాన్ని చాటుకున్న కర్నాటక అభిమాని

**నంద్యాల క్రైం, నవంబరు 5, ప్రభాత వార్త:** నేటి సమాజంలో ఒకరిపై ఒకరు అభిమానం చాటుకోలేని ఈరోజుల్లో చాల అరుదు. అభిమానం ఒకరి సొత్తు కాదు. ఒకరిపై ఒకరు మనసులో అభిమానం పెంపొందించుకోవడం అరుదు. జిల్లాలే కాదు పొరుగు రాష్ట్రమైన కర్నాటకకు



చెందిన ఆనంద్ శిల్పా వీరాభిమాని శిల్పాచిత్రాన్ని చిత్రలేఖనంతో పెయింట్ గీసి తన అభిమానాన్ని చాటుకున్నారు. శిల్పాచిత్రాన్ని ఉన్నది ఉన్నట్లుగా కళ్లకు కట్టినట్లు బొమ్మను గీసి అందరిని అకట్టుకునేలా రూపుదిద్దారు. ఈచిత్రపటాన్ని చూసిన అభిమానులు ముగ్దులయ్యారు. శిల్పా కుటుంబ సేవలను సోషల్‌మీడియాలో చూసి అకర్శితులై శిల్పా రవిరెడ్డి గారిపై అభిమానంతో స్వాతాగా అర్టిస్టు అవ్వడం మూలాన తన చేతులతో గీసిన అయిల్ ప్రింటు చిత్రపటాన్ని ఎమ్మెల్యే శిల్పా రవికి అందించిన ఆనంద్ పవన్. కళలకు ప్రాధాన్యం ఇచ్చిన ఎమ్మెల్యే మెచ్చి ఓ చిరుబహుమతిని కూడ ఆయనకు అందించారు.

## వెంటనే అరెస్టు చేయాలి

**కర్నూలు న్యూసిటి, నవంబరు 5, ప్రభాతవార్త:** నందిగామలో బాదుడే బాదుడు కార్యక్రమానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీవ్ చేయడం భారీ ఎత్తున



జనసందోహంతో కొనసాగుతున్న మీటింగ్‌లో కొంత మంది వైసీపీ మూకలు చంద్రబాబు కాన్వాయ్‌పై, చీఫ్ సెక్యూరిటి అఫీసర్‌పై మధుపై రాళ్లు విసరడంతో గాయాలు అయ్యాయి. ఈదాడిని తీవ్రంగా ఖండిస్తు శనివారం కర్నూలు బుధవార పేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇంకోసారి ఇటువంటి చర్యలు జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. కార్యమ్రంలో టిడిపి మాజీ కార్పొరేటర్ ఎస్ సామన్న, టిడిపి సీనియర్ నాయకులు గద్దం దావీదు, మద్దిలేటి, అధికార ప్రతినిధి దాదర్, రాంప్రకాష్, టిడిపి సీనియర్ నాయకులు దాదురు బజార్ అన్న,ఎం నారాయణ, బాబు, మధు చిన్న శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఓటు హక్కు నమోదుచేసుకోవాలి

**కర్నూలు విద్య, నవంబరు 5, ప్రభాతవార్త:** త్వరలో నిర్వహించబడే గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉపాధ్యాయులు అర్హతను బట్టి ఓటుహక్కును నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ప్రైవేట్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. మూడు సంవత్సరాల సర్వీసును కలిగి ఉండి ప్రస్తుతం జిల్లా పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ అర్హతను బట్టి నమోదు చేసుకోవాలి. ప్రైవేట్, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఇందుకు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అర్హతను పరిశీలించాలని, తప్పుగా సమర్పిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని డిఇఓ తెలిపారు. తప్పుగా ఓటరు నమోదు అయితే ఆ పాఠశాల గుర్తింపును రద్దుచేయడంతో పాటు శాఖపరమైన చర ్యలుంటాయని తెలిపారు.

## కార్తీక వనభోజనానికి కుటుంబాలతో రండి

**కర్నూలు విద్య, నవంబరు 5, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా రజక సంఘాలు ఐక్యవేదిక అధ్వర్యంలో రెండవ కార్తీక వనభోజన కార్య క్రమాన్ని రజక సంఘం నాయకుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి రాజు, లీగల్ షేర్ చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు గోల్డ్‌మాన్ శ్రీను, ఉపాధ్యక్షులు లక్ష్మన్న,మధు, గోపి, రంగడు, శంకరు, జయరాం అధ్వర్యంలో జరగనున్నట్లు తెలిపారు. అదివారం కర్నూలు నగరంలోని వన్ అండ్ ఫుడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రజక కుటుంబ సభ్యులు తమ కుటుంబాలతో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో కార్తీక వనభోజనాని ్న ఆనందించి అస్వాదించాలని వారు కోరారు.

## పెన్షనర్లు ఇన్‌కం ట్యాక్స్ మినహాయింపులు ట్రెజరీలో ఇవ్వాలి

**నంద్యాల విద్య, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఇన్‌కం ట్యాక్స్ మినహాయింపుల కోసం తమ సేవింగ్స్ సంబంధించిన పత్రాలను ఈనెల 15లోపల అయా ట్రెజరీ కార్యాలయాల్లో సమర్పించాలని నంద్యాల జిల్లా ట్రెజరీ అధికారి సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. వివరాల మేరకు రాష్ట్ర డైరెక్టరు అదేశాలు ఇచ్చినందున 2022-23 సంవత ్సరం వార్షిక పెన్షన్‌పై చెల్లించాల్సిన ఆదాయపన్ను రికవరీని చేపట్టాలని అదేశించారు. ఈమేరకు నవంబరు నెల నుంచి ఫిబ్రవరి నెల వరకు సిఎఫ్ఎంఎస్ వారే నెల నెల రికవరీ చేస్తారని పెన్షనర్లు తమ ఆదాయపన్ను మినహాయింపు కొరకు సేవింగ్స్ చేసిన హౌస్ లోను, పిఎఫ్, ఇన్సురెన్స్ పాలసీలు వంటివి సంబంధించిన కాపీలను ఖజాన కార్యాలయంలో ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లాలో పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత ఫ్రొర్మాలో వారు సేవింగ్ చేసిన జిరాక్స్ కాపీలను అఫీసు కార్యాలయంలో ఇచ్చినా ఆదాయ పన్ను నుంచి మినహాయింపుకు అర్హులు అవుతారని ఆయన పేర్కొన్నారు.

## వృద్ధురాలికి న్యాయం చేస్తాం

**మిడుతూరు, నవంబర్05, ప్రభాతవార్త ;** మండలంలోని కాజీపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు హాజీరాబీకి పొలం విషయంలో న్యాయం చేస్తామని తహసీల్దార్ సిరాజుద్దీన్ హామీ ఇచ్చారు. వృద్ధురాలికి 1979 సంవత్సరంలో ప్రభుత్వం ఒకటిన్నర ఎకరా అసైన్‌మెంట్ భూమి ఇచ్చారు. అప్పటి నుంచి తానే పొలం సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నానని వృద్ధురాలు చెప్పారు. కాగా నందికొట్కూరు ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు ఆ పొలం తమదని తమ పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని ఆ వృద్ధురాలు వాపోయింది. నాకు ప్రభుత్వం ఇచ్చిన పొలం పట్టా పాసు పుస్తకాలు ఉన్నాయని, ఇప్పటికీ తానే అనుభవిస్తున్నానని, కాగా నా పేరు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానన్నారు. అయితే ఈ విషయం శనివారం దాదాపు 105 సంవత్సరాలు వయస్సు ఉన్న వృద్ధురాలు తనకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కు మొరపెట్టుకుంది. దీనికి వెంటనే స్పందించిన తహసీల్దార్ ఫోర్జరీ సంతకాలు, డూప్లికేట్ పట్టాలను గుర్తించి నిజమైన పాసు పుస్తకాలు ఉన్న వాటి వివరాలను సేకరించి వృద్ధురాలికి న్యాయం చేస్తామన్నారు.

## చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లు విసరడం హేయమైన చర్య

**కర్నూలు న్యూసిటి, నవంబరు 5, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాన్వాయ్ రాళ్లు విసరడం హేయమైన చర్య అని తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, ప్రధాన కార్యదర్శి గోపినాథ్ యాదవ్‌లు తీవ్రంగా ఖండించారు. ఈదాడి ఘటన నుంచి నారాచంద్రబాబు నాయుడు సురక్షింతంగా బయటపడడం ఎంతో సంతోషానిచ్చిందని పార్టీ నాయకులు పరమేష్, సత్రం రామకృష్ణుడు, హనుమంతరావు చౌదరి, చంద్రకళాబాయి పేర్కొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ శ్రీనారాచంద్రబాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో రానున్న రోజుల్లో రాష్ట్రానికి మరింత సేవలు అందించేందుకు ఆ భగవంతుడు అశీర్వదించి ముందుకు తీసుకుపోవాలని వారు కోరారు.

## వార్తా ప్రభావం తప్పు చేసిన వ్యక్తిపై తగిన చర్యలు



మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం రఫిక్

**ఆదోనిలీగల్, నవంబర్05, ప్రభాతవార్త ;** ఇటీవల ఆదోని ఆర్టీసీ డిపోలో ఓ డ్రైవర్ బస్సు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతుండగా ఆర్టీసీ స్క్వాడ్ అధికారులకు రెడ్‌హ్యాండెడ్గఆ పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశారు. వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే.. ఈ విషయంపై ఆదోని డిపో మేనేజర్ మహ్మద్‌రఫిక్ ఘాటుగా స్పందించి శనివారం ఉదయం ఆ సెల్ ఫోన్‌లో మాట్లాడిన డ్రైవర్‌పై తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు. కర్నూలు డీపీటీఓ ఆదేశాల మేరకు ఆ డ్రైవర్‌ను సంబంధిత కర్నూలు డీపీటీఓ కార్యాలయా నికితదుపరి చర్యల నిమిత్తం పంపించడం జరిగిందని డీఎం రఫిక్ 'ప్రభాతవార్త'కు తెలిపారు. ఏదేమైనా ఆదోని డిపోలో కార్మికుల, ప్రయాణికుల సంక్షేమమే ధ్యేయంగా చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ చెప్పారు.

## మహిళ పై గుర్తు తెలియని వ్యక్తి దాడి

**- తలపై బలంగా కత్తిపోట్లు - బంగారు ఆభరణాలను దోచుకుపోయిన ఆగంతకుడు**

**బనగానపల్లె, నవంబర్5, ప్రభాతవార్త:** బనగానపపల్లె మండల పరిధిలోని పాతపాడు గ్రామంలో మహిళ పై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి బంగారు ఆభరణాలను దోచుకువెళ్లిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శంకర్‌నాయక్ తెలిపిన వివరాల మేరకు మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో గ్రామానికి చెందిన గాలి కుమారస్వామి అనే వ్యక్తి ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి ఇంట్లో ఉన్న అతని భార్య గాలి రామలక్ష్మమ్మ పై కత్తితో దాడి చేశాడన్నారు. తల పై కత్తితో తీవ్రంగా గాయపరిచి ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దోచుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. గాలి రామలక్ష్మమ్మ తలపై మూడు కత్తిపోట్లు గాయాలు కావడంతో హుటాహుటిన బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేసు_న్నట్లు ఎస్ఐ శంకర్ నాయక్ తెలియజేశారు.

## గుట్టపాడు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంటు ప్రారంభం

**ఓర్వకల్, నవంబర్05, ప్రభాతవార్త ;** 'గడపగడపకు మన ప్రభుత్వం'లో ప్రజల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సహకారంతో లక్ష్మికాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నిధులతో కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి చేతులమీదుగా శనివారం ప్రారంభించారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా తాగడానికి మినరల్ వాటర్ ఉంచాలనే ఉద్దేశ్యంతో ఈ ప్లాంట్ నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, గ్రామ నాయకులు పెద్ద అయ్యపురెడ్డి, చిన్న అయ్యపురెడ్డి, మహేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, దూదేకుల దస్తగిరి, స్కూల్ చైర్మన్ మహేష్, ఉప సర్పంచ్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ శివనాగప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జయపరిమళ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలి



భోజనాన్ని రుచి చూస్తున్న ఎంఇఓ

**నంద్యాల విద్య, నవంబరు 5, ప్రభాతవార్త:** జగనన్న గోరుముద్దలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మండల విద్యాశాఖాధకారి బ్రహ్మం పేర్కొన్నారు. శనివారం మండలంలోని పెద్ద కొట్టాల ప్రాథమిక పాఠశాల మధ్యాహ్నభోజన పథకాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు శనివారం మెను ప్రకారం వడ్డించాల్సిన ఆహారాన్ని రుచిచూశారు. పాయసం, అన్నం, సాంబారు రుచిచూచి సంతృప్తి వ్యక్తం చేశారు. భోజన సమయంలో విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. రోడ్డుపక్కన పాఠశాల ఉండడంతో మెయిన్ గేట్ ఎల్లప్పుడు మూసి ఉంచాలని వారికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంట నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయాలని తూ ప్రాను వేసుకొని విద్యార్థులకు వంట వడ్డించాలని చేతులకు గ్లౌసులు వేసుకోవాలని, పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. అనంతరం రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. పాఠశాలకు రైల్వేస్టేషన్‌మాస్టర్ వెంకటాద్రి దొరస్వామి నీలిమా స్వర్ణలత దంపతులు ఇచ్చిన కంప్యూటరును పరిశీలించి దీని ద్వారా విద్యార్థులు చిన్నతనం నుంచే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సమావేశంలో హెచ్‌ఎం స్వర్ణకుమారి, భాస్కర్‌రెడ్డి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## జనం లేక వెల వెల బోయిన వికేంద్రీకరణ సభ

**- నిరాశ పడిన నేతలు - వికేంద్రీకరణతోనే ప్రాంతాలు అభివృద్ధి - కోట్ల హర్ష**



సభలో ప్రసంగిస్తున్న కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

**కోడుమూరు, నవంబర్ 5,(ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మూడు రాజధానుల వికేంద్రీకరణ కార్యక్రమాలు శనివారం కోడుమూరులో నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సారధ్యంలో జరిగిన వికేంద్రీకరణ సభకు జనం లేక వెల వెల బోయింది. దీంతో ఇక్కడికి వచ్చిన లాయర్లకు, వైకాపా నేతలకు సభ ముందు జనం పల్చగా కనపడడంతో తీవ్ర నిరాశే మిగిల్చింది. ముందుగా ఆ పార్టీ శ్రేణులు స్థానిక పాతబస్టాండలో కోట్ల సర్కిల్ నుంచి కొత్త బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆ పార్టీ నాయకులు సందే విక్రం ఏర్పాటు చేసిన డిజె సౌండ్‌తో మారు మ్రోగించారు. ఆ తరువాత స్థానిక ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభకు హాజరైన నేతల వికేంద్రీకరణ ఏర్పాటుపై పలువురు నేతలు రాష్ట్ర ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ప్రసంగించారు. సభలో నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వికేంద్రీకరణపై స్వాతంత్రం రాక ముందు నుంచే పోరాటాలు సాగుతున్నాయని గుర్తు చేశారు. స్వాతంత్రం తరువాత నుంచి రాష్ట్ర విభజనలు జరిగిన వీటిలో ఇప్పటి వరకు రాయలసీమ ప్రాంతాల వాసులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించ లేక పోతున్నారని స్పష్టం చేశారు. ఆంధ్రరాష్ట్ర ఆవతరణకు ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల ఆశయాలు ఎక్కడ ఫలించాయని ప్రశ్నించారు. గత 2014లో రెండు తెలుగు రాష్ట్రాలు విభజన జరిగిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వప్రయోజనాలకు పెద్ద పీఠ వేశారని ఆరోపించారు. ఒక పథకం ప్రకారంగా ముందే టీడీపీ నేతలు అమరవాతిని రాజధానిగా చేసుకొని ల్యాండ్ మాఫియాకు పాల్పడిందని ఇలాంటి మోసాల వల్ల ఆంధ్రరాష్ట్రంలో ఒకే ప్రాంతం అభివృద్ధి జరగడం తప్ప విభజనతో సాధించింది ఏమి లేదన్నారు. టీడీపీ నేతల కుట్ర పూరిత రాజకీయాలకు మోస పోకూడదనే లక్ష్యంతో వికేంద్రీకణకు వైకాపా పచ్చజెండా వేసిందన్నారు. ఆంధ్రరాష్ట్రం అన్ని ప్రాంతాలు అభివృద్ధి జరగాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడూ రాజధానులను ఏర్పాటు చేసేందుకు వికేంద్రీకరణ కోసం పోరాటం సాగిస్తున్నారని, ఈ పోరాటానికి ప్రజలు కూడా ఐక్యంగా ముందుకు వచ్చి పోరాటంలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రాఘునాథ్‌రెడ్డి, స్థానిక వైకాపా నాయకులు క్రిష్ణారెడ్డి, జీతూరి ప్రవీణ్‌కుమార్, రవిరెడ్డి, రమేష్‌నాయుడు, క్రిష్ణాపురం శ్రీనివాసరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, మాదులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి సారో...



**ప్యాపిలి నవంబరు5(ప్రభాతవార్త ):** ఒకరు తప్పు చేస్తే మరోకరు శిక్ష అనుభవిస్తున్నారు. ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలను అందించడానికి ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థలో కూడ నిర్లక్ష్యం కనిపిస్తున్నది. వాలంటరు చేస్తున్న చిన్న తప్పులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దూరమైన ప్రజలు అల్లాడిపోతున్నారు. హౌస్ మ్యాప్ హోల్డింగ్ చేయడంలో వాలంటరు చేసిన తప్పు ఒక వితంతువు మహిళకు ఫించన్ కట్ అయింది. అదే చేయూతను అందించాల్సిన వైఎస్ఆర్ చేయూత దూరమయింది. వాలంటరీ చేసిన తప్పుకు నష్టపోయి న్యాయం చేయండి సారో అంటూ ఒక వితంతురాలు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న సంఘటన ప్యాపిలి పట్టణంలో చోటు చేసుకుంది. ప్యాపిలి పట్టణానికి చెందిన షేక్ ఖజాబీ అనే మహిళ రెండవ సచివాలయ పరిధిలో నివసిస్తున్నారు. హౌస్ మ్యాప్ హోల్డింగ్ చేయడంలో వాలంటరీ మూడవ సచివాలయం పరిధిలోకి ఆమెను మారు ్చేశారు. వాలంటరీ చేసిన హౌస్ హోల్డ్ మ్యాపులో హోంగార్డు ఉద్యోగస్తుడు ఉండటంతో ఆమెకు వస్తున్న వితంతవు ఫించన్‌ను నిలుపుదల చేశారు. అప్పటి వరకు ఆమెకు వస్తున్న వితంతువు ఫించన్ రావడం లేదు. దీనితో ప్రతి నెల వస్తున్న 2500 రూపాయలు రాక ఇబ్బందులు పడుతున్నామని బాధిత మహిళ తెలిపారు. అంతే కాకుండ వాలంటరీ నిర్లక్ష్యంగా మ్యాపింగ్ చేయడం వల్ల ప్రభుత్వం అందిస్తున్న వైఎస్ఆర్ చేయూత పథకం కూడ అందడం లేదు. దీనితో సంవత్సరానికి 50వేల రూపాయలను నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మూడవ సచివాలయంకు సంబంధించిన వాలంటరీ పద్దతి తెలియకుండ నిర్లక్ష్యంగా ఇష్టం వచ్చిన విధంగా మ్యాపింగ్ చేయడం వల్ల ప్రజలు ప్రభుత్వ పథకాలు అందక నష్టపోతున్నారని పేర్కొన్నారు. వాలంటరీ తప్పు సరిదిద్దాల్సి అధికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించడమే కాకుండ తామేమి చేయలేమని చేతులెత్తేయడం శోచనీయం. హౌస్ మ్యాపింగ్‌లో వాలంటరీ చేసిన తప్పు వల్ల నష్టపోయిన తమకు న్యాయం చేయాలని వితంతురాలు ప్రతి రోజు సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికి కనికరించే అధికారే కనిపించడం లేదని వాపోయారు. తప్పు చేసిన వాలంటరీపై చర్యలు తీసుకోని వితంతవు మహిళకు ఫించన్‌ను పునరుద్దరించి న్యాయం చేయాలని ప్రజలు కోరారు.

## కెసి కెనాల్‌లో కాలు జారిపడిన అశాకార్యకర్త

**ప్రాణాపాయస్థితి నుండి కాపాడిన స్థానికులు**



**పగిడ్యాల, నవంబరు 5,ప్రభాతవార్త :** కెసి కెనాల్‌లో బట్టలు శుభ్రంచేసేందుకు వెళ్లి కాలు జారిపడి కొట్టుకుని పోతున్న అశాకార్యకర్తను స్థానికులు ప్రాణాపాయస్థితి నుండి కాపాడిన సంఘటన పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో శనివారం ఉదయం చోటుచేసుకుంది. నెహ్రూనగర్‌లో అశాకార్యకర్తగా పనిచేస్తున్న ఎస్.రాణి అర్లపాటు గ్రామనివాసి. అయితే ఎస్.రాణి ఇంటిపక్కనున్న జ్యోతి అనే అమ్మాయిని తీసుకుని కెసికెనాల్‌కు బట్టలు శుభ్రంచేయడానికి వెళ్లింది. ప్రమాదవశాత్తు కాలుజారి కెసిలో పడి కొట్టుకుని పోతున్న నేపథ్యంలో వడ్డున కూర్చున ్న అమ్మాయి జ్యోతి స్థానికులకు ఏడ్చుకుంటూ వెళ్లి సమాచారం ఇచ్చింది. వంద మీటర్లదూరంవరకు మునిగితేలుకుంటూ వెళ్లున్న నేపథ్యంలో బండారు శ్రీనివాసులు చూసి కాపాడేందు ప్రయత్నించారు. అయితే సాధ్యంకాకపోవడంతో పొలానికి బైకుపై వెళ్తున్న కిషోర్‌రెడ్డి చెప్పడంతో కెసి కెనాల్‌లోదిగి వడ్డుకు చేర్చారు. అప్పటికే రాణి స్పృహతప్పిపడిపోయింది. 108వాహనానికి సమాచారం అందించారు. హుటాహుటీన చికిత్సనిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వ అసుపత్రిలో ప్రథమ చికిత్సచేశారు. అనంతరం వారి సూచేనలమేరకు కర్నూలు ప్రభుత్వ అసుపత్రికితరలించారు. చికిత్సపొందిన రాణి అరోగ్యంగా వుందనీ సచివాలయం ఎఎన్ఎం చంద్రావతి, కుటుంబసభ్యులు తెలిపారు. రాణివెంటతీసుకెళ్లిన జ్యోతి అమ్మాయి వడ్డున కూర్చోని కొట్టుకుని పోతున్న నేపథ్యంలో సమాచారం ఇవ్వకుంటే ఘోరప్రమాదం జరిగివుండేదనీ స్థానికులు తెలిపారు. రాణి ప్రాణాలను కాపాడిన కిషోర్‌రెడ్డి, బండారు శ్రీనివాసులును పలువురు అభినందించారు.

## నాటుసారా ధ్వంసం



**వెల్దుర్తి, నవంబర్5, ప్రభాతవార్త :** వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో దాదాపు 14 నాటుసారా కేసులకు సంబంధించి పట్టుబడిన నాటుసారాను శనివారం వెల్దుర్తి పోలీసులు పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు సమక్షంలో ధ్వంసం చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వెనుక భాగంలో దాదాపు 191 లీటర్లు పట్టుబడిన నాటుసారా ధ్వంసం చేసినట్లు పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలైన నాటుసారా, పేకాట, మట్కా, బెల్టుషాపువంటి వాటి జోలికి ఎవరైనా వెళితే వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. చట్టపరంగా వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంట ఎస్సై రామమోహన్‌రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లో పంటలు సాగు చేశాము ఈ సమయంలో సెంటు భూమి కూడా ఇవ్వం



**కోవెలకుంట్ల, నవంబరు 5, ప్రభాతవార్త :** పొలాల్లో ప్రస్తుతము పంటు సాగు చేశాము మీ విద్యుత్ పోల్స్ కోసం సెంటు భూమి కూడా ఈ సమయంలో ఇవ్వలేమని మండల వైసిపి కన్వీనరు భీమిరెడ్డి. ప్రతాపరెడ్డి రైతు సంఘ నాయకుడు కానాల. రవిరెడ్డిలు అన్నారు. శనివారము స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అర్డిఓ వెంకటరెడ్డి విద్యుత్ స్థంబాలు పొలాల్లో వేయడనాకి రైతులతో సమీక్ష నిర్వహించారు. కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ వద్ద కేంద్రము ప్రభుత్వం నిదులతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మిణము చేపట్టారు. దీనికి సంజామల మండలంలోని ముదిగేడు సబ్ స్టేషన్ నుండి విద్యుత్ కనెక్షన్ అమర్చాలి. అది చేయాలంటే ముదిగేడు నుండి కోవెలకుంట్ల వరకు ఉన్న రైతుల పొలాల్లో స్థంబాలు నాటాలి. దానికి రైతులకు సంబందించిన భూములు అవసరము దీనికి అర్డిఓ వెంకటరెడ్డి రైతులతో సమావేశము నిర్వహించారు. ఈసందర్భముగా అర్డిఓ మాట్లాడుతూ మీ పొలాలకు సంబందించిన నష్టపరిహాము ఇస్తాము స్థంబాలు నాటు కోవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి స్పందించిన మండల వైసిపి కన్వీనరు భీమిరెడ్డి. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మా పొలాల్లో ప్రస్తుతము పంటలు సాగు చేశాము అవి పూర్తి అయిన పిదప అంటే ఫిబ్రవరి, మార్చి మాసాల్లో మాట్లాడుదామని చెప్పారు. అది కూడా సెంటుకు రూ 200000 ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రూ 90000 ఇస్తుందని అర్డిఓ చెప్పారు. మీరు ఇచ్చేది ముష్టికాదు 2018లోనే ప్రవేటు విద్యుత్ లైన్ లాగిన వారు సెంటుకు 90000నుండి రూ 1.10లక్షలు ఇచ్చారని చెప్పారు. నాడు రిజిస్టేషన్ ఫీజు రూ 1.70లక్షలు ఉంటేదని చెప్పారు. కాని నేడు రిజిస్టేషన్ ఫీజుకు 3.85లక్షల దాకా ఉందని చెప్పారు. అందుకే రిజిస్టేసన్ నిబందన ప్రకారము సెంటుకు రూ 200000 ఇస్తే మా పొలాల్లో మీ స్థంబాలు నాటు కోవచ్చని చెప్పారు. కాదు, కూడదు, పంట పొలల్లోనే నాటుతామని దౌర్జనము చేస్తే రైత ఉలందని కలిసి కోర్టును అశ్రయిస్తామని చెప్పారు. మీరు కొండ ప్రాంతాల్లో ఇచ్చిన విదముగా చెబుతున్నారు. మీ పొలాలకు ఇక్కడి పొలాలకు రేటులో చాలా వ్యత్యాసము ఉందని చెప్పారు. అందుకు సెంటుకు రూ 200000 ఇస్తేనే మా పొలాల్లో అడుగు పెట్టనిస్తామని చెప్పారు. దీనితో కలెక్టరు నివేదిక అదిస్తామని అర్డిఓ చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**మహానంది, నవంబరు 5, ప్రభాతవార్త:** మహానంది మండలం బోయలకుంట్లమెట్ట వద్ద తుఫాన్, బైకు ఢీకొ న్న సంఘటనలో ఇద్దరికిగాయాలు అయ్యాయని మహా నంది ఎస్ఐ నాగార్జునరెడ్డి తెలిపారు. శనివారం గాజుల పల్లె నుంచి గోపవరంకు బయలుదేరిన సర్వశిక్షఅభియాన్ ఎఐ శంకర్‌రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంటు అజయ్‌కు మా ర్‌రెడ్డి మార్గమధ్యలో బోయలకుంట్ల మెట్ట వద్ద ప్రమాదం జరిగింది. గాయపడ్డ ఎఇని నంద్యాల ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జాతీయ అథ్లెటిక్‌కు ఎంపికైన డిగ్రీ కళాశాల విద్యార్థి



**కర్నూలు విద్య, నవంబరు 5, ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బిఎ ద్వితీయ సంవత ్సరం విద్యార్థిని చంద్రప్పగారి దేవి జాతీయ జూనియర్ అథ్లెటిక్ చాంఫియన్‌షిప్-2022కు పోటీలకు ఎంపిక కావడం జరిగింది. నవంబరు 11 నుంచి 15వ తేది వరకు అస్సాం రాజధాని గౌహతిలో జరగబోయే 37వ జాతీయ జూనియర్ అథ్లెటిక్ చాంఫియన్‌ఫిప్-2022నకు 4ఇన్‌టు400 రిలే పరుగు మరియు 800 మీటర్ల పరుగుపందెం విభాగాల్లో ఎంపికకావడం జరిగింది. ఈసందర ్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కళావతి విద్యార్థిని అభినందించారు. జిల్లా నుంచి ఎంపికైన ఎకైక బాలిక కావడంతో కళాశాలకు గర్వకారణమని తెలిపారు. జాతీయస్థాయిలో మెరుగైన ప్రతిభ కనబరచాలని పలువురు అకాంక్షించారు.

## యాగంటిలో అఖండ జ్యోతి ఏర్పాటుకు సర్వంసిద్ధం

**- అఖండ జ్యోతి ప్రారంభోత్సవానికి రానున్న టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి**



**బనగానపల్లెరూరల్, నవంబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటిలో కార్తీక పౌర్ణమి రోజున నిర్వహించ తలపెట్టిన అఖండ జ్యోతి నిర్మాణ పనులను పూర్తయ్యాయి. యాగంటి క్షేత్రానికి ఎగువన పడమటి దిశగా ఎర్రమల గిరుల పై అరుణాచలంలో వెలిగే అఖండ జ్యోతిలా అఖండ జ్యోతిని వెలిగించేందుకు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యాగంటి క్షేత్రంలో నిర్వహి స్తున్న శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదా నసత్రం ఆధ్వర్యంలో దాతల సహకారంతో పెద్దఎత్తున ఈ నిర్మాణాన్ని ఆయన చేపట్టడం జరిగింది. కార్తీక పౌర్ణమి రోజున 5.30గంటల సమయంలో టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి యాగంటిక్షేత్రానికి చేరుకుని ఈ జ్యోతి వెలిగించే కార్య క్రమంలో పాల్గొననున్నారు. అదే విధంగా క్షేత్రంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఉచితంగా అందజేసిన స్థలంలో నిర్మించ తలపెట్టిన టీటీడీ కళ్యాణమండపం నిర్మాణ పనులను ఆయన ప్రారంభించ నున్నారు. అంతేకాకుండా మొదటిసారిగా టీటీడీ ఆధ్వర్యంలో యాగంటి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి రోజున నిర్వహిస్తున్న లక్షదీపోత్సవ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొనను న్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొననున్నారు.

## శబరిమలకు మహా సైకిల్‌యాత్ర..!

**:- మూడో ఏడాది ధర్మశాస్త దర్శనార్థం సైకిల్‌యాత్రతో బయలుదేరిన అయ్యప్ప భక్తులు**

**ఆదోని, నవంబరు 5, ప్రభాతవార్త :** కార్తీకమాసం పురస్కరించుకుని మూడవ సంవత్సరం సైకిల్‌యాత్ర చేస్తున్నట్లు గురుస్వామి రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురుస్వామి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆదోని అశ్వర్థలక్ష్మి నారాయణ దేవాలయం నుండి అయ్యన్న గురుస్వామి శిష్యబృందం నాగనాథన గురువు ఆశీస్సులతో శనివారం ఆదోని నుండి శబరిమలకు మూడోఏడాది సైకిల్‌యాత్ర ఐదుగురు బృందంతో బయలుదేరినట్లు తెలిపారు. ఈ యాత్ర సుమారు 1000కి.మీల మేర 12రోజుల ప్రయాణంలో కర్ణాటక, తమిళనాడు, కేరళ మీదుగా శబరిమల చేరుకుంటామని తెలిపారు. ఈ నెల 17న అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుంటామని ఈ యాత్రలో సత్య, వినోద్‌రెడ్డి, సిద్ద, వినయ్‌లు సైకిల్‌యాత్ర చేస్తున్నట్లు తెలిపారు.



## రైతు కుటుంబానికి రూ.7లక్షల చెక్కు అందజేత

**బేతంచెర్ల, నవంబర్5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామానికి చెందిన కల్లూరి శ్రీనివాసులు రైతు కుటుంబానికి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం రూ.7లక్షల చెక్కును ఆయన స్వగృహం నందు అందజేశారు. శ్రీనివాసులు పంట సాగు చేయడంలో భాగంగా చేసిన అప్పులు తీర్చేందుకు ఇబ్బందులకు గురై ఏప్రిల్ నెలలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు ప్రభుత్వానికి శ్రీనివాసులు భార్య రమాదేవి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దరఖాస్తు చేసుకోవడంతో రైతు ఆత్మహత్య కింద ఈ మొత్తం మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాన్ని పోషించుకోవడంతోపాటు పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని ఆర్థిక మంత్రి బాధితురాలికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, బుగ్గానిపల్లె కౌన్సిలర్ మధు తదితరులు ఉన్నారు.

## మైనార్టీ ఐటిఐ కళాశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలి



మంత్రి జయరాం, ఎమ్మెల్యే సాయిలకు వినతిపత్రం

**ఆదోని రూరల్, నవంబరు 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అరెకట్ గ్రామంలో ఉన్నటు వంటి ప్రభుత్వ మైనార్టీ ఐటిఐ కళాశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఆదోని నియోజకవర్గ శాసనసభ్యులు వై సాయిప్రసాద్‌రెడ్డిలకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీ ఐటిఐ కళాశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. కళాశాల పనులు పూర్తయి దాదాపు 3సం॥లు కావస్తున్నా ఇంతవరకు ప్రారంభానికి నోచుకోకపోవడం చాలా దుర్మార్గమన్నారు. ఆదోని పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల లేక చాలామంది విద్యార్థులు వేరే మండలానికి వెళ్లి అనేక ఇబ్బందులు పడుతూ చదువును అభ్యసిస్తున్నారన్నారు. కావున విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని వెంటనే మైనార్టీ ఐటిఐ కళాశాలను ప్రారంభించాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో విద్యార్థులను కలుపుకుని పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, గౌస్, గణేష్, నాగరాజు, సందీప్ తదితరులున్నారు.

## మాధవరంలో చోరీ

**- రెండు తులాల బంగారం అపహరణ - విచారణ చేస్తున్న పోలీసులు**



చోరీ జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

**మాధవరం(మంత్రాలయం), నవంబర్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో చోరీ జరిగినట్లు ఎస్ఐ కిరణ్ శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన బోయ బొగ్గుల నరసన్న అనే వ్యక్తి శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి తమ పొలంలో పని నిమిత్తం పొ లానికి వెళ్ళారు. కుటుంబీకులు తమ పనులు ముగించుకొని తిరిగి తమ ఇంటికి రాగా అప్పటికే తమ ఇంటి తాళాలు పగులగొట్టి ఇంటిలో బీరువాను కూడాపగలగొట్టి అందులో ఉన్న రెండు తులాల బంగారు నగలును ఎత్తుకెళ్ళినట్లు పేర్కొన్నారు. ఫింగర్ ప్రింట్ ్స అధికారులకు సమాచారం ఇవ్వగా అధికారులుచోరీ జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించినట్లు వెల్లడించారు. నిందితులను త్వరలోనే పట్టుకొని కఠినంగా శిక్షిస్తామన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## విద్యార్థులు సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలి

**-చిరుధాన్యాలపై క్విజ్, చిత్రలేఖనం పోటీలు**



**నంద్యాల, నవంబరు 5, ప్రభాతవార్త:** మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థులు అధునిక శైలీలో మార్పుల కోసం దేశ అంతర్జాతీయాల్లో 2023 సంవత ్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత ్సరంగా ప్రకటించారు. ఈసందర్భాన్ని పురష్కరించుకొని విద్యార్థులకు ఆర్ఎఆర్ఎస్ అధ్వర్యంలో డైరెక్టరు డా.సి వెకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లాలోని పలు పాఠశాలలకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ఎన్‌జిఓ కాలనీలో ఉన్న గుడ్‌షెప్పర్డు ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ప్రిన్సిపాల్ జేస్సీపాల్, కరస్పాడెంట్ జోషప్, సామేల్ పలు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా ఆహారభద్రతో చిరుధాన్యాల పాత్ర అధునిక జీవనశైలిలో ఆరోగ్యానికి వరాలు, చిరుధాన్యాలు అనే అంశంపై క్విజ్, మరియు చిత్రలేఖనం పోటీల్లో విజయం సాధించారు. విద్యార్థులు అత్యంత ప్రతిభ ప్రదరి ్శంచి అద్భుతమైన చిత్రలేఖనాన్ని ప్రదర్శించి విజయాని ్న సాధించడంతో నంద్యాల జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా గుడ్‌షెప్పర్డు పాఠశాల విదా ్యర్థులు ప్రశంస పత్రాన్ని షీల్డ్‌ను అందుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## స్కానింగ్ సెంటర్ల లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే కఠిన చర్యలు

నంద్యాల హాస్పటల్, నవంబరు 5, ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని స్కానింగ్ సె ంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిటీ నిర్వాహకులు తెలిపారు. శనివారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనివాస్ డిఎం అండ్ హెచ్ఓ డా.వెకటరమణ, కమిటీ సభ్యులు డా.ప్రవీణ్‌కుమార్, డా.అనురాధ, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు డా.రాజశేఖర్, పాల్‌రాజారావు, మిద్దె రామరావులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారుమాట్లా్డుతూ పిసి, పిఎన్‌డిటి యాక్టు మేరకు జిల్లాలోని ఏ స్కానింగ్ సెంటర్‌లో కూడ లింగనిరా ్ధరణ పరీక్షలు చేయకూడదు. అడపిల్లల నిష్పత్తి పెంచడానికి భ్రూణహత్యలు అరికట్టడానికి ప్రతే ్యక చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్కానింగ్ సెంటర్లలో ఎలాంటి అవినీతి జరిగిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడపిల్లల నిష్పత్తి తగ్గితే రాబోయే రోజుల్లో సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ సిబ్బంది అడ, మగ అని తెలుపకుండా చూడాలని అలా తెలిపినవారు ఫిర్యాదు చేస్తేచట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.